

ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలు నేటి (బుధవారం) నుంచి మార్చి 9వరకు నిర్వహించనున్నారు. అలాగే మార్చి 22 నుంచి మే 25 వరకు ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. వరుసగా మూడునెలల పాటు క్రికెట్ మ్యాచ్‌లు ఉండటంతో బెట్టింగ్‌లకు పందెంరాయుళ్లు, మాఫియాలు సన్నద్ధం అవుతున్నాయి. యువతే లక్ష్యంగా వీరు పందేలకు రెడీ అవుతున్నారు. బాల్ బాల్‌కు బెట్టింగ్‌లు నిర్వహించేం దుకు ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్‌లు సిద్ధం చేసుకుంటున్నారు. ఓ వైపు అవీఇవీ కుదవ పెడుతూ... మరోవైపు అధిక వడ్డీలకు అప్పులు చేసైనా ఈసారి జాక్‌పాట్ కొట్టాల్సిందేనని పందెంరాయుళ్లు భావిస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్ మ్యాచ్‌లు ముగిసేసరికి ఎంతమంది నగదు పోగొట్టుకొని రోడ్డున పడతారో... ఇంకెంతమంది ఆత్మహత్య చేసుకుంటారో... ఎన్నికాపురాలు కూలిపోతాయో... వేచి చూడాల్సిందే.

పందేలకు సన్నద్ధం

- బాల్.. బాల్‌కు బెట్టింగ్
- యువతే లక్ష్యంగా రంగంలోకి మాఫియా

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తాజాగా బెట్టింగ్‌లు కొత్త రంగు పులుముకున్నాయి. గతంలో లాగా ఓ ప్రాంతంలో ఉండి నగదును నేరుగా ఒకరితో ఒకరు పందెం పెట్టుకునే పరిస్థితులు ఇప్పుడు లేవు. పందెం రాయుళ్లు హోటళ్లు, లాడ్జీల్లో గదులను అద్దెకు తీసుకొని ఈ మ్యాచ్‌కు ఇంత... ఈ ఓవర్‌కు ఇన్ని రన్స్.. ఈ బాల్‌కు ఇంత స్కోర్... అంటూ నేరుగా నగదు కలుపుకునే పరిస్థితులు బాగా తగ్గాయి. అలాగని అవి జరగటం లేదని కాదు.. అయితే నేడు టెక్నాలజీ పరుగులు తీస్తుండటంతో బెట్టింగ్ విధానంలోనూ మార్పులు వచ్చాయి. ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా క్రికెట్ కోసం యాప్‌లు ఉన్నాయి. దీంతో ఫోన్ ద్వారా నేరుగా బెట్టింగ్‌లు సాగుతున్నాయి. బెట్టింగ్ నిర్వహించేవారు యాప్‌ల వివరాలు తెలిపి, అడ్వాన్స్‌గా రూ.5వేల నుంచి రూ. లక్షలు వరకు వేయాలని సూచిస్తారు. ఆ నగదును ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా పంపాలని నెంబర్లు ఇస్తారు. నగదు జమ అయ్యాక, పందెం కాసుకునే అవకాశం కల్పిస్తారు. బెట్టింగ్‌ముఠా ప్రత్యేక టీమ్‌గా ఏర్పడి ఈ దోపిడీకి పాల్పడుతున్నారు. అయితే ఈ యాప్‌లను నిర్వహించేది ఎవరు... ఎవరికి మనం ఆన్‌లైన్ ద్వారా నగదు పంపుతున్నాం.. అనే వివరాలు అసలు తెలియవు. అయినా బెట్టింగ్ మత్తులో పడి యువత జీవితాలను నాశం చేసుకుంటున్నది.



- ఆన్‌లైన్‌లో బహిరంగంగానే...
- ప్రత్యేక యాప్‌ల ద్వారా నిర్వహణ
- నేటి నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ
- మార్చి 22 నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లు
- జూదంతో నాశనమవుతున్న జీవితాలు
- వీధిన పడుతున్న కుటుంబాలు

ఫ్యాన్సీలు....రేటింగ్‌లు

యాప్‌ల్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే సమయంలో మ్యాచ్ ప్రారంభం కాకముందే బాగా ఆడే టీమ్‌లను బట్టి రేటింగ్ పెడతారు. మ్యాచ్ ప్రారంభం నుంచి చివరి వరకు బెట్టింగ్‌లకు అవకాశం ఉంటుంది. యాప్‌లో చూపించే రేటింగ్ ప్రకారం పందెలు కాయవచ్చు, ఇవి కాకుండా ఫ్యాన్సీలు ఉంటాయి. ఒక ఓవర్‌కు ఇన్ని రన్స్ కొట్టలేరు.. ఇన్ని కొడతారు...ఆ బ్యాట్స్‌మెన్ ఇన్ని రన్స్ చేస్తాడు.. 10 ఓవర్స్‌లో ఇంత స్కోర్ చేస్తాడు...ఇలా ఫ్యాన్సీలు ఆడుకునే అవకాశం ఉండటంతో ప్రతి దానిపై పందెలకు సన్నద్ధం అవుతున్నారు.

బానిసలవుతున్న యువత

క్రికెట్ పందేల వైపు యువతే ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు సెల్‌ఫోన్లు, యాప్‌లే జీవితంగా వ్యవహరిస్తున్నారు. సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, బంగారు చైన్‌లు, బైక్‌లు, కార్లు కుదువ పెట్టి అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని పందేలు కాస్తున్నారు. చివరకు అప్పుల ఊబిలో కూరుకుపోయి జీవితాలనే పోగొట్టుకుంటున్నారు. యువతతోపాటు ఈ వ్యసనానికి బానిసవుతున్న పలువురు కష్టపడిన సొమ్ముతో పాటు ఇంట్లో ఉన్న సొమ్మును, చివరికి భార్య మెడలోని తాళిని, ఆడ బిడ్డల చెవుల్లోని కమ్మలను కూడా కుదవపెట్టి, బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు

తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం

బెట్టింగ్‌లకు పాల్పడుతూ చివరకు ఆత్మహత్యలకు పాల్పడేస్థితికి మీ పిల్లలు వస్తున్నారేమో.. తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలి. ఇంట్లో ఉన్న సమయంలోనూ, మ్యాచ్‌లు జరుగుతున్నప్పుడు ఫోన్ పట్టుకొని మీ పిల్లలు ఏమి చేస్తున్నారో గమనించాలి. ఇంట్లోని వస్తువులు కన్పించక పోయినా, ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నా వారిని మానసిక వైద్యనిపుణుల వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇప్పించాలి. ఏదిఏమైనా ఈ మూడునెలలపాటు యువత పట్ల జాగ్రత్తగా ఉండాలి.

వీఎస్‌యూ వీసీగా శ్రీనివాసరావు

వెంకటాచలం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) వైస్ చాన్సలర్ (వీసీ)గా ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావును నియమిస్తూ ఏపీ ఉన్నత విద్యాశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన ఢిల్లీ టెక్నాలజికల్ యూనివర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జి వీసీగా ఉన్న ప్రొఫెసర్ సారంగం విజయభాస్కర్‌రావు గతంలో ఫిజిక్స్ ప్రొఫెసర్‌గా ఎస్వీయూలో పనిచేయగా, తిరిగి అక్కడికే వెళ్లారు.



అల్లం శ్రీనివాసరావు

ఘనంగా వీడ్కోలు

ఈ సందర్భంగా విజయభాస్కర్‌రావుకు వీఎస్‌యూ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మంగళవారం సాయంత్రం ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన్ను శాలువాలతో సన్మానించి, పుష్పాగుచ్ఛాలను అందజేశారు. అనంతరం పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ ఇన్‌చార్జి వీసీగా విజయభాస్కర్‌రావు ఏడునెలలపాటు విశేష సేవలందించారని, ఆయన నేతృత్వంలో విద్యార్థుల శ్రేయస్సుకు వీఎస్‌యూ అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వీఎస్‌యూ అభివృద్ధికి కృషి చేసిన ఆయన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ, కావలి పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ టీ వీరారెడ్డి పాల్గొన్నారు.



విజయభాస్కర్‌రావుకు వీడ్కోలు సన్మానం చేస్తున్న రిజిస్ట్రార్ సునీత, అధ్యాపకులు, సిబ్బంది

త్వరలో ఎంఐజీ లేఅవుట్లు

- ఎన్ఎంసీ పరిధిలోనూ ఏర్పాటుకు యత్నం
- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



కలెక్టరు ఆనంద్‌తో చర్చిస్తున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు (జడ్పీ), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నియోజకవర్గాల పరిధిలో మిడిల్‌క్లాస్ ఇన్‌కమ్ గ్రూపు (ఎంఐజీ) లేఅవు ట్లను త్వరలో ఏర్పాటు చేస్తామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ అంశంపై ఆయన మంగళవారం కలెక్టరు ఓ. ఆనంద్‌ని కలసి చర్చించారు. ఆనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారి సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాలను గుర్తించి, త్వరగా నుడాకు అప్పగించాలని కలెక్టరును కోరామన్నారు. స్థలాల సేకరణ తుదిదశలో ఉందని ఆయన తెలిపారని వివరించారు. స్థలాలను అప్పగించగానే అన్ని సౌకర్యాలతో నుడా ఆధ్వర్యంలో లేఅవుట్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే ప్రజలకు అందిస్తామన్నారు. అలాగే నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో కూడా లేఅవుట్లను వేసేందుకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని కలెక్టరు కోరామని వెల్లడించారు. ఇందుకు కలెక్టరు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అక్రమ లేఅవుట్లను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టరు వివరించారని కోటంరెడ్డి పేర్కొన్నారు.

'నక్ష'తో పారదర్శకంగా రికార్డుల తయారీ

నెల్లూరు (సిటీ,ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రాంతాల్లో భూ సర్వేతో పారదర్శకంగా రికార్డులు తయారవుతాయని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ జియో స్పేషికల్ నాలెడ్జి బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్(నక్ష) ను నిర్వహిస్తున్నదని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మంగళవారం నగర కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సూర్యతేజతో కలిసి నక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నెలపాటు జరిగే ఈ సర్వేతో పలు ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. భూరికార్డులన్నీ కచ్చితంగా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ప్రతి రికార్డును జీఐఎస్‌తో మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. స్మార్టు సిటీ తయారీలో ఈ సర్వే ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. నెల్లూరును ప్రయోగాత్మకంగా తీసుకుని ఈ ప్రక్రియను చేపట్టారని ఆయన వివరించారు.

నిరీక్షణకు తెర !

- ఇక నుంచి త్వరగానే రిజిస్ట్రేషన్లు
- స్లాట్ బుకింగ్‌తోనే ప్రక్రియ
- కొత్తగా ఆన్‌లైన్ క్యూ మేనేజ్‌మెంట్ విధానం
- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

నెల్లూరు (హరనాథపురం) ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆస్తులు, పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ క్యూ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ మేరకు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ విధానంలో దస్తావేజులు, వివాహాలు రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. స్లాట్ బుక్ అయితే ఆ సమయానికి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళితే సరిపోతుంది. ఇంతకు ముందులాగా కార్యాలయలో గంటల కొద్దీ నిరీక్షించాల్సిన అవసరం ఉండదు. స్లాట్ బుక్ చేసుకుంటే ఆయా వ్యక్తులే హాజరైతే సరిపోతుంది. ప్రస్తుతం భూములు, ఆస్తులు, వివాహాల రిజిస్ట్రేషన్లకు తప్ప మిగిలిన రిజిస్ట్రేషన్లకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో క్యూ నిర్వహణ సరిగ్గా లేక, ముందు వచ్చిన వారికి ముందుగా రిజిస్ట్రేషన్లు జరగడంలేదు. దీంతో కంప్యూటర్ ఆధారిత నిర్వహణ విధానాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చింది. దీంతో రిజిస్ట్రేషన్లు కూడా పరిమితంగా ఉంటాయి. పరిమితి దాటి వచ్చిన స్లాట్ బుకింగ్‌ను తరువాత రోజుకు మార్చుతారు.



వివాహ రిజిస్ట్రేషన్‌కు హాజరైన జంట, వారి కుటుంబ సభ్యులు

జిల్లాలో పరిస్థితి

జిల్లాలో 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటిలో సగటున రోజుకి 10 నుంచి 50 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. స్లాట్ బుకింగ్ అందుబాటులోకి వస్తే రిజిస్ట్రేషన్ ఎన్ని గంటలకు చేస్తారో సమయం కేటాయి స్తారు. ఆ సమయానికి కార్యాలయాలకు వెళితే సరిపోతుంది.

స్లాట్ బుకింగ్ ఎలా..

వెబ్‌పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ వివరాలు ఆన్‌లైన్‌లో ఫారంలో నింపాలి. ఆ తర్వాత ఐడీ వస్తుంది. ఆ ఐడీ ఆధారంగా రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించి స్లాట్ బుక్ చేసుకుని ఆ సమయానికి కార్యాలయానికి వెళ్లాలి. లేదా మొబైల్ యాప్ ద్వారా ప్రజలు వారికి కావాల్సిన సేవలను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు క్యూఆర్ కోడ్‌తో ఓ టోకెన్ వస్తుంది. ఆ క్యూఆర్ కోడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి కూడా చేరుతుంది. స్లాట్ బుక్ చేసుకోవడానికి ఎలాంటి ఫీజు చెల్లించ అక్కర్లేదు. కానీ స్లాట్ రద్దు చేసుకుంటే మాత్రం రూ.100 చెల్లించాలి. రద్దు చేసుకున్న స్లాట్‌ను మళ్లీ బుక్ చేసుకుంటే రూ.200 ఫీజు చెల్లించాలి.

- సెలవు రోజుల్లో కూడా స్లాట్ బుక్ చేసుకోవచ్చు. సెలవుకు ముందు రోజు సాయంత్రం ఐదుగంటల్లోగా స్లాట్ బుక్ చేసుకోవాలి. ఈ సదుపాయం జిల్లా ప్రధాన కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే అందుబాటులో ఉంది. డిమాండు మేరకు జిల్లాలోని అన్ని కార్యాలయాలకు విస్తరించనున్నారు. సెలవురోజున రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రూ.5వేల ఫీజు చెల్లించాలి.
- ఎనీ వేర్ విధానంలో స్లాట్ బుక్ చేసుకోవాలనుకుంటే, రిజిస్ట్రేషన్ తేదీ ముందు రోజు సాయంత్రం నాలుగు గంటలకల్లా రిజిస్ట్రేషన్ చేయాల్సిన ఆస్తి.. ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉందో..? వారికి పంపాలి.

స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్లు ప్రారంభిస్తాం

తమ శాఖ ఉన్నతాధికారుల నుంచి స్లాట్ బుకింగ్‌కు సంబంధించి విధివిధా నాలు అందాల్సి ఉంది. విధి విధానాలు అందాక స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభిస్తాం. దీంతో ప్రజలకు డబ్బుతో పాటు సమయం కూడా ఆదా అవుతుంది.

- ఐ.విజయరాణి, రిజిస్ట్రార్





ఆక్రమణలతో కుచించుకుపోయిన కుంకుమపూడి చెరువు

కబ్జా చెరలో 'కుంకుమపూడి'

- విద్యుత్ మోటార్లతో చెరువు నీరు తోడివేత
- ఆక్రమణలపై అధికారులకు ఫిర్యాదు
- సర్వే చేసి హద్దుల ఏర్పాటుకు రైతుల డిమాండ్
- పట్టీపట్టనట్లుగా అధికార యంత్రాంగం

వెంకటాచలం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెముడుగుంట పంచాయతీ పరిధిలోని కుంకుమపూడి చెరువు ఆక్రమణలకు గురైంది. సర్వే నెంబరు-2లో ఉన్న ఈ చెరువు విస్తీర్ణం సుమారు 64.30 ఎకరాలు. చెరువు కింద 100 ఎకరాలకు పైగానే ఆయకట్టు ఉంది. కానీ చెరువు విస్తీర్ణంలో సుమారు 20 ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని కొందరు రైతులు పేర్కొన్నారు. అలాగే కాలువలు, చెరువు కట్ట కూడా కబ్జా కోరల్లో చిక్కుకుందని వారు తెలిపారు. ఆక్రమణలతో నీటి నిల్వ సామర్థ్యం బాగా తగ్గిందని, సర్వే చేసి చెరువు ఆక్రమణలను తొలగించాలంటూ ఇరిగేషన్ ఎస్ఈకి రైతులు మొరపెట్టుకున్నారు. కానీ ఇంతవరకు వారు స్పందించిన దాఖలాలు లేవు.



చెరువు నీటిని తోడేస్తున్న విద్యుత్ మోటారు

మోటార్లతో నీటి తోడివేత

చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్దఎత్తున విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి నీటి తోడేస్తున్నారని, దీంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆయకట్టు రైతులు అంటున్నారు. అనుమతి లేని విద్యుత్ మోటార్లపై విద్యుత్‌శాఖ అధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. అయితే నీటి తోడేస్తున్న భూస్వాముల జోలికి వెళ్లే ధైర్యం అధికారులకు లేదని వారు విమర్శలు గుప్పిస్తున్నారు. చెరువు ఆక్రమణలతో వేసవిలో మూగజీవాలకు నీళ్లు ఉండడం లేదని, బావుల్లో నీరు అడుగంటి పోతున్నాయని రైతులు పేర్కొన్నారు. చెరువు ఆక్రమణదారులకు, అక్రమంగా విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసిన భూస్వాములకు కొంతమంది ఇరిగేషన్, విద్యుత్‌శాఖ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు వెనకడుగు వేస్తే ఆక్రమణలు మరింత పెరిగే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి చెరువు విస్తీర్ణంపై సర్వే చేయించి, ఆక్రమణలతోపాటు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లను తొలగించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక రైతులతో కలిసి బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మారంరెడ్డి రాధారెడ్డి ఇరిగేషన్ ఎస్ఈకి వినతిపత్రాన్ని అందించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.



శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానము

నల్లువాడ గ్రామము, దుత్తలూరు మం., శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
svpd_nrwd@yahoo.in సెల్ నెం. : 79899 62262

ఈ-ప్రొక్యూరుమెంట్-సీల్డు టెండరు-బహిరంగ వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, దుత్తలూరు మండలం, నల్లువాడ గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానము నందు **తేది.01.03.2025 శనివారము ఉ.11.00 గం.లకు 2025-26** ఆర్థిక సంవత్సరమునకు అనగా **తేది.01.04.2025 నుండి తేది.31.03.2026** వరకు వివిధ హక్కులు లీజుకు యిచ్చుటకు **ఈ-ప్రొక్యూరుమెంటు/ సీల్డు టెండర్లు/ బహిరంగ వేలం పాటలు,** అదే రోజు **ఉదయము 9.30 గం.లకు** దేవస్థానమునకు సంబంధించిన వివిధ షాపులను మూడు సంవత్సరముల కాలపరిమితికి అద్దెకు ఇచ్చుటకు సీల్డుటెండర్లు/ బహిరంగ వేలం పాటలు మరియు అదే రోజు **మధ్యాహ్నం 03.00 గం.లకు** దేవస్థానమునకు అవసరమైన వివిధ ఐటములు సరఫరా చేయుటకు **ఈ-ప్రొక్యూరుమెంట్/సీల్డుటెండర్లు** దేవస్థాన కార్యాలయము వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల సమక్షమున జరుపబడును.

ఐటం నెం.	వివరములు	ధరావత్తు రూ.	లీజు కాలపరిమితి
	ఈ-ప్రొక్యూరుమెంట్ / సీల్డు టెండర్లు/బహిరంగ వేలం పాటలు		
1.	టెంకాయలు, పూజా ద్రవ్యములు అమ్ముకొను హక్కు	5,00,000/-	ఒక్క సంవత్సర కాలమునకు అనగా తేది: 01-04-2025 నుండి తేది. 31.03.2026 వరకు
2.	కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొను హక్కు	2,00,000/-	
3.	భక్తులు సమర్పించు చీరలు, రవికలు సేకరించుకొను, విక్రయించు హక్కు	2,00,000/-	
	సీల్డు టెండర్లు / బహిరంగ వేలం పాటలు		
4.	పొంగలి షెడ్డు నందు గల గ్యాస్ పొయ్యిలు అద్దెకు ఇచ్చుకొను హక్కు	50,000/-	
5.	పండ్లు, పూలు, పూలమాలలు అమ్ముకొను హక్కు	50,000/-	
6.	పాదరక్షలు భద్రపరచుకొను హక్కు	5,000/	
7.	దేవస్థానమునకు సంబంధించిన షాపు నెం.01 నుండి 15 వరకు, షాపు నెం.20 నుండి 27 వరకు (కాలపరిమితి మూడు సంవత్సరముల వరకు)	10,000/ (ఒక షాపుకు)	తేది: 01.04.2025 నుండి తేది: 31.03.2028 వరకు
	ఈ-ప్రొక్యూరుమెంటు		
8.	కిరాణ, లడ్డు, పడితరము, పారిశుధ్య సామాగ్రి సరఫరా చేయుట	2,00,000/-	ఒక్క సంవత్సరం కాలమునకు అనగా తేది. 01.04.2025 నుండి తేది. 31.03.2026 వరకు
	సీల్డు టెండర్లు		
9.	పుష్పము సరఫరా చేయుట	20,000/-	
10.	పాలు, పెరుగు సరఫరా చేయుట	5,000/-	
11.	అభిషేకము సామానులు సరఫరా చేయుట	5,000/-	
12.	కరెంటు మరియు ప్లంబింగ్ సామానులు సరఫరా చేయుట	5,000/-	
13.	వంటచెఱకు సరఫరా చేయుట	5,000/-	
14.	గోశాలకు వరిగడ్డి సరఫరా చేయుట	5,000/-	

షరతులు: 1) ఐటెం నెం.1 నుండి 3 వరకు హక్కులకు ఈ-ప్రొక్యూరుమెంటు/సీల్డు టెండర్లు/ బహిరంగ వేలం ఈ మూడింటిలో ఎందులో ఎక్కువ మొత్తము లభిస్తే సదరు మొత్తమును ఖరారు చేయబడును. 2) ఐటెం నెం.4 నుండి 7 వరకు సీల్డు టెండర్లు/బహిరంగ వేలం పాటలు ఈ రెండింటిలో ఎందులో ఎక్కువ మొత్తము లభిస్తే సదరు మొత్తమును ఖరారు చేయబడును. 3) ఐటెం నెం.8నకు ఈ-ప్రొక్యూరుమెంటు ద్వారా మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. అందులో తక్కువ మొత్తము దాఖలు చేసిన టెండరును మాత్రమే ఖరారు చేయబడును. 4) ఐటెం నెం.9 నుండి 14 వరకు సీల్డు టెండర్లు ద్వారా మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. అందులో తక్కువ మొత్తము దాఖలు చేసిన టెండరును మాత్రమే ఖరారు చేయబడును. 5) ఐటెం నెం.1 నుండి 7 వరకు **టెండరు షెడ్యూల్స్ తేది: 19-02-2025 నుండి తేది:01-03-2025** ఉదయము 9.30 గం.ల వరకు రూ.500/- చెల్లించి పొందవచ్చును. 6) ఐటెం నెం.9 నుండి 14 వరకు టెండరు షెడ్యూల్స్ **తేది:19-02-2025 నుండి తేది: 01-03-2025 మధ్యాహ్నం 01.00 గం.ల వరకు రూ.500/-** చెల్లించి పొందవచ్చును. అదే రోజు మధ్యాహ్నం 02.00 గం.ల వరకు టెండరు షెడ్యూల్స్ స్వీకరించబడును. 7) ఈ-ప్రొక్యూర్‌మెంటు/ సీల్డు టెండర్లు/బహిరంగ వేలంపాటలలో పాల్గొనువారు హిందువులై ఉండవలెను. 8) ఈ-టెండరు వివరములు www.eprocurement.gov.in లో AP Endowments Department Marketing నందు చూడగలరు. మిగిలిన షరతులు దేవస్థానము కార్యాలయము నందు తెలుసుకొనవచ్చును.

అమ్మవారి సేవలో
వ్యవస్థాపక ధర్మకర్తలు | నల్లువాడ, తేది : 18.02.2025 | కార్యనిర్వహణాధికారి

కావలి పురపాలక సంఘము, కావలి

సి.నెం.54/2025/ఏ1 తేది:17-02-2025.

బహిరంగ వేలం ప్రకటన

కావలి పురపాలక సంఘమునకు సంబంధించిన ఈ దిగువ తెలిపిన మార్కెట్లకు చెందిన దినసరి రుసుములు వసూలు చేయుటకు 2025-26 సంవత్సరమునకు అనగా తేది.01-04-2025 నుండి 31-03-2026 వరకు ఒక సంవత్సర కాలమునకు లీజుకు ఇచ్చుటకు తేది.24-02-2025 ఉదయము 11.00 గంటలకు కావలి పురపాలక సంఘ కార్యాలయపు ఆవరణలో కమీషనర్ గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు వేలములో పాల్గొనుటకు
1. సాల్వెన్సి సర్టిఫికేట్ సర్టిఫికేటు దాఖలు పరచుటకు ఆఖరు తేది.22-02-2025 సాయంత్రం 05.00 గంటల వరకు
2. మునిసిపాలిటీకి ఎలాంటి పన్నులు బకాయిలేనట్లుగా నో డ్యూస్ సర్టిఫికేటు.
పై తెలిపిన దస్తావేజులు జతపరచి నిర్ణయించిన ధరావత్తు మొత్తము చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను.

వ.నెం.	మార్కెట్ వివరములు	చెల్లించుటకు ధరావత్తు మొత్తము (రూ.లలో)	సాల్వెన్సీ మొత్తము (రూ.లలో)
1.	సంత్రి మరియు పండ్ల మార్కెట్	6,00,000/-	40,00,000/-
2.	చేపలు, మాంసము మార్కెట్	2,50,000/-	5,00,000/-
3.	జంతు వధశాల	50,000/-	1,50,000/-

గమనిక: మిగిలిన వివరములను ఆఫీసు పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.

కమీషనరు, కావలి పురపాలక సంఘము

ఆనకట్ట.. ప్లాస్టిక్ మేట..!



ఉదయగిరి ఆనకట్టలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. పట్టణంలోని అన్ని ప్రాంతాల నుంచి మురుగు నీరు ఆనకట్టలోకి చేరుతోంది. ఆ నీటి గుండా ఖాళీ ప్లాస్టిక్ సీసాలు, గ్లాసులు, పాలథిన్ కవర్లు, ఇతరత్రా వ్యర్థాలు ఆనకట్టకు చేరుతున్నాయి. మరోవైపు పలువురు దుకాణదారులు ఖాళీ టెంకాయలు, హోటళ్లల్లో వచ్చే వ్యర్థ పదార్థాలను అందులోనే వేస్తున్నారు. దీనికితోడు ఆనకట్ట నీటిలో గుర్రపుడెక్క అల్లుకోవడంతో దుర్వాసనతోపాటు దోమలకు కేంద్రంగా మారింది. వీటి వల్ల ప్రమాదం పొంచి ఉందని, ప్లాస్టిక్ వ్యర్థాలు అక్కడికి చేరుకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

- ఉదయగిరి, (ఆంధ్రజ్యోతి)



శిథిలావస్థలో పోలీసు క్వార్టర్స్

పట్టణ నడిబొడ్డున శిథిలావస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని, వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇలా వదిలేయడం వలన ఆక్రమణకు గురయ్యే అవకాశం కూడా ఉందని, వెంటనే పోలీసు శాఖ వారు వాడుకలోకి తీసుకు రావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

- వింజమూరు, (ఆంధ్రజ్యోతి)

మూలయ్య నిర్వాకం.. గోడ నీడే ఆధారం..

నాడు-నేడు పనులతో పాఠశాలలు, కళాశాలలను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తున్నామంటూ గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్పలు చెప్పి గాలికి వదిలేయడంతో గోడ నీడే విద్యార్థులకు ఆధారమైంది. ఉదయగిరి ఏఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 338 మంది ఉన్నారు. అయితే కళాశాలలో నాలుగు తరగతి గదులే ఉండడంతో వారంతా వరండాలు, ఆరుబయట నేలపైనే బైఠాయించి విద్యాభ్యాసం చేయాల్సి వస్తోంది. దీనికితోడు ఫిబ్రవరి మాసంలోనే ఎండలు అధికంగా ఉండడంతో గోడ నీడనే ఆధారంగా చేసుకుని విద్యాభ్యాసం చేస్తున్నారు. నాడు-నేడు రెండో విడతలో కళాశాలకు అదనపు తరగతులకు నిధులు మంజూరు చేయకపోవడం, మరమ్మతులకే మంజూరు చేయడంతో విద్యార్థులు అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొంది.

- ఉదయగిరి, (ఆంధ్రజ్యోతి)



కాఫీ పొడితో అపురూప చిత్రాలు

ప్రతిభ

కాఫీ పొడితో చిత్రాలు గీ(వే)యడంలో ఆయన దిట్ట. ఎన్నో సాహిత్య గ్రంథాలు, వార, మాస పత్రికల్లో ప్రచురించిన కథలు, ఫీచర్ పేజీలకు ఆయన ముఖ చిత్రకారుడిగా అందరికీ పరిచయమే. ప్రముఖ చిత్రకారుల నుంచి స్ఫూర్తిపొందని ఆయన ఎన్నో జాతీయ, రాష్ట్రస్థాయి చిత్ర ప్రదర్శనల్లో పాల్గొని అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. ఆయనే గుర్రం శ్రీనాథ్.

- రూపశిల్పి గుర్రం శ్రీనాథ్
- ఎన్నో పత్రికల్లో ఆయన బొమ్మల ప్రచురణ
- ప్రతిఒక్కరి జీవితంలో చిత్రకళ భాగం కావాలి

ఉమ్మడి నెల్లూరు జిల్లా కోట గ్రామంలో గుర్రం శ్రీనాథ్ 1962 జనవరి 19న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుర్రం వెంకటస్వామి- కృష్ణమ్మ. ఆయనకు ఊహ తెలిసిన నాటి నుంచి పలక, కాగితాలపై పలుచిత్రాలు గీసేవాడు. శ్రీనాథ్ అభిరుచిని గుర్తించిన తండ్రి చిత్రలేఖనంలో ప్రోత్సహించారు. దీంతో ఆయన తన ఐదో ఏటనే పెన్సిల్‌తో బొమ్మలు వే(గీ)యడం నేర్చుకున్నారు. పరిసరాలను, జంతువులను పరిశీలించి, వాటి హావభావాలను అవపోసన పట్టి చిత్రాలు గీసేవారు. అలా సాధన చేస్తూ చేస్తూ... సరస్వతి, గణపతి, లక్ష్మీదేవి, విష్ణువు, తదితర చిత్రాలను కలర్ పెన్సిళ్లతో వేయడం మొదలు పెట్టారు. పేపర్, గోడలపై ఆ చిత్రాలు గీయడంతో పాటు రంగుల చాక్‌పీసులు, బొగ్గులతో గోడలు, అరుగులపై సినిమా నటీనటులు, రాజకీయ నేతల చిత్రాలను పెద్దవిగా వేయడం నేర్చుకున్నారు.

● ప్రముఖ చిత్రకారుల నుంచి ప్రేరణ

పాఠశాల విద్యలోనే శ్రీనాథ్ ప్రముఖ చిత్రకారుల చిత్రాలను చూసి ప్రేరణ పొందారు. వడ్డాది పాపయ్య, శంకర్, చిత్ర, జయ తదితర చిత్రకారుల చిత్రాలను ఏకలవ్య శిష్యుడిగా సాధన చేశారు. వివిధ చిత్రాలు గీయడంలో పట్టు సాధించారు. ప్రకృతి చిత్రాలు వేయడంలోనూ చక్కగా అవగాహన పెంచుకున్నారు. ఈ క్రమంలో మంచి చిత్రకారుడిగా గుర్తింపు రావడానికి గట్టి పునాది పడింది.


● ప్రతిచోటా ప్రథమస్థానమే...

హైస్కూలు, పాలిటెక్నిక్, డిగ్రీ (బీఎల్) కళాశాలల్లో చదివే రోజుల్లోనే ఆయా సంస్థలు నిర్వహిం చిన డ్రాయింగ్, ఆర్ట్స్ పోటీల్లో శ్రీనాథ్ ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాల స్థాయిలో జేసీస్ క్లబ్ నిర్వహించిన 'స్వాతంత్ర్య సమరం - టంగుటూరు ప్రకాశం' అంశంపై వేసిన చిత్రానికి, పోతనా మాత్యుడి పంచశతజయంతి సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలోనూ, తిక్కనపీఠం నిర్వహించిన కవిత్రయం జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలో నూ, వీఆర్ లా కళాశాలలో నిర్వహించిన న్యాయదేవత, చిత్రలేఖన పోటీలోనూ, జిల్లా సైన్స్ సెంటర్ నిర్వహించిన 'నాడు - నేడు వాతావరణం' చిత్రలేఖన పోటీల్లోనూ ఆయన మొదటి స్థానంలో నిలిచారు.

- నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి)



కాఫీ పెయింట్‌తో గీసిన సింగారించుకుంటున్న వనిత



కాఫీ పొడితో రూపొందించిన తల్లీకూతురు ఇలస్ట్రేషన్ చిత్రం

● విద్యాభ్యాసం

కోటలో హైస్కూలు విద్య, నెల్లూరులో పాలిటెక్నిక్, వీఆర్ కళాశాలలో బీకామ్, చెన్నైలో డ్రాయింగ్ కోర్సులు పూర్తి చేసి హయ్యర్‌లో ప్రథమ స్థానం సాధించారు. అనంతరం కర్నాటకలోని ఓపెన్ యూనివర్సిటీలో చిత్రలేఖనం కోర్సు అభ్యసించారు.

● స్వచ్ఛంద పదవీ విరమణ

1987లో నెల్లూరు జడ్పీ కార్యాలయంలో టైపిస్టుగా చేరారు. 2002లో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. 2013 నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా కొనసాగారు. 2024 మార్చి 31న స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. వృత్తిలో రాణిస్తూనే శ్రీనాథ్ చిత్రకారుడిగా ఆంధ్రభూమి, విహారి, నిత్య, ఉష, విశాలాక్షి తదితర వార, మాస పత్రికలకు ముఖచిత్రాలను గీసేవారు. ఈ నేపథ్యంలో చిత్రలేఖనాన్ని ఆయన ప్రవృత్తిగా చేసుకున్నారు.

చిత్రకళ నేర్పించాలి : శ్రీనాథ్



చిత్రకళ ప్రతి ఒక్కరికి జీవితంలో భాగం కావాలి. అప్పుడే మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు సామాజిక, శాస్త్ర అంశాలపై పట్టు లభిస్తుంది. నాలాంటి మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమందికి చిత్రకళల పట్ల ఆసక్తి ఉన్నా రాణించేందుకు అవకాశాలు లేవు. చిత్రకళ పాఠశాలను ఏర్పాటు చేసి, ఆసక్తి ఉన్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నదే నా జీవితాశయం.

- నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి)

వంద కిలోల గంజాయి స్వాధీనం

- ఉలవపాడు హైవే వద్ద తనిఖీల్లో పట్టివేత
- అనకాపల్లి జిల్లాకు చెందిన ఇద్దరి అరెస్టు
- పరారీలో మూడో వ్యక్తి
- విజయవాడ నుంచి చెన్నైకి తరలిస్తుండగా ఘటన

కందుకూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉలవపాడు మండలకేంద్రం సుబ్రహ్మణ్య స్వామి ఆలయ సమీపంలో జాతీయ రహదారిపై చేపట్టిన వాహనాల తనిఖీలో అక్రమంగా తరలిస్తున్న వంద కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయిని తరలిస్తు న్న అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కొంతలి గ్రామానికి చెందిన ఇల్లపు నాగేశ్వరరావు ఇదే జిల్లా నాతవరం మండలం మన్నేపురట్ల గ్రామానికి చెందిన తాడి నాగ సత్యనారాయణను అరెస్టు చేశారు. కందుకూరు డీఎస్పీ సీహెచ్‌వీ బాలసుబ్రహ్మణ్యం మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలిలు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై సీఐకి అందిన సమాచారంతో ఉలవపాడు ఎస్ఐ అంకమ్మను అప్రమత్తం చేసి సీఐ కూడా స్వయంగా వెళ్లారు. గంజాయి రవాణా చేస్తున్న మహేంద్రక్యాబ్ వాహనాన్ని వదిలేసి స్మగ్లర్లు పారిపోయే ప్రయత్నం చేశారు. ఇందులో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మూడో వ్యక్తి దుర్గారావు పరారీ అయ్యాడు. పట్టుబడిన ఇద్దరిని అరెస్టు చేసి వాహనంతో సహా 95 ప్యాకెట్లలో ఉన్న వంద కిలోల గంజాయిని, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి స్మగ్లర్లను విచారించగా ఆనందవేలు అనే వ్యక్తి గంజాయి కావాలని అడగటంతో తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఆనందవేలుతో పాటు స్మగ్లింగ్ చేస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గంజాయిని పట్టుకున్న సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ అంకమ్మతో పాటు సిబ్బంది ఎస్. శంకర్, పి. శ్రీనివాసరావు, కె. బ్రహ్మయ్య, ఎస్కే రిజ్వాన్, జయశంకర్, ఎం. మాలకొండయ్య, డి. బ్రహ్మయ్యలను డీఎస్పీ అభినందించారు.



గంజాయి నిందితులతో కందుకూరు డీఎస్పీ, సీఐ, ఉలవపాడు ఎస్ఐ

పాఠశాలల్లో భాషోత్సవాల ప్రారంభం

● భాషల ఔన్నత్యం కోసమే నిర్వహణ ● నాలుగు రోజులపాటు విద్యార్థులకు పోటీలు : డీఈవో

నెల్లూరు(విద్య), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం భాషోత్సవాలు ప్రారంభమయ్యాయి. వివిధ నైపుణ్యాలతో భాష అభ్యసనాన్ని విద్యార్థులకు అందించడం, అంతరించి పోతున్న భాషల గొప్ప దనాన్ని చాటిచెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా మంగళ వారం నుంచి 21వతేదీ వరకు నాలుగు రోజులు పలు భాషలకు సంబంధించి వివిధ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో డాక్టర్ ఆర్ బాలాజీ రావు తెలిపారు. భాషల పండుగ ప్రారంభం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులతో, సిబ్బందితో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో ఎంపిక చేసిన భాషలకు సంబంధించి ఆయా తేదీల్లో పఠనం, పొట్టి కథలు చెప్పడం, రాయడం, చర్చావేదిక, వక్తృత్వం, ఉపన్యాసం, స్పెల్‌చెక్, రోల్‌ప్లే, బోధనోపకరణాల తయారీ వంటి అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. తొలిరోజు పలు పాఠశాలల్లో ఆంగ్ల భాషపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



నెల్లూరులోని ఫత్తేఖాన్‌పేట మునిపిపల్ పాఠశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థి

జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు
షేక్ అలీం ఎంపిక

కందుకూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంతోష్‌నగర్‌కు చెందిన షేక్ అలీం జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. బీటెక్ పూర్తిచేసి ప్రస్తుతం ఎంటెక్ చదువుతున్న ఈయనకు చిన్నప్పటినుంచి బాడీ బిల్డింగ్‌పై ఆసక్తి ఉంది. దీనికితోడు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తాను ఈ దశకు చేరుకోగలిగానని అలీం తెలిపారు.





జట్లకొండూరులో వరిపైరును పరిశీలిస్తున్న డీఏవో సత్యవాణి

జిల్లాలో 295 ధాన్యం
కొనుగోలు కేంద్రాలు

- రాయితీలకు యూనిక్ నెంబర్ తప్పనిసరి
- ఈకేవైసీ చేయకపోతే ఇబ్బందులు
- జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి

మనుబోలు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ ఏడాది 295 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి తెలిపారు. మండలంలోని జట్లకొండూరు పంచాయతీలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 3.66 లక్షల మంది రైతులున్నారన్నారు. ముందుగా పీఎం కిసాన్ కింద ఉన్న 1.71 లక్షల మందికి ప్రత్యేక యూనిక్ నెంబరు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 50 వేల మంది రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. నెలాఖరుకల్లా ఈ కార్యక్రమం నూరుశాతం పూర్తి చేస్తామన్నారు. ఆ తరువాత మిగతా రైతులకు ఇస్తామన్నారు. వ్యవసాయశాఖ నుంచి ఎలాంటి రాయితీలు రావాలన్నా ఈ యూనిక్ నెంబర్ ప్రధానమన్నారు. రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించాలన్నారు. ఇది చేయకపోతే ధాన్యం కొనుగోలు చేసే విషయంలో రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. నవంబర్ నెలలోనే నాట్లు జగాలని, కొన్నిచోట్ల ఆలస్యం చేయడంతో వాతావరణ పరిస్థితులు సరిగాలేక దిగుబడి తగ్గుతోందన్నారు. ప్రతి వెయ్యి మెట్రిక్ టన్నుల ధాన్యం కలిగిన ఆర్‌బీకేల పరిధిలో మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు నర్సోజీరావు, శివనాయక్, ఏవో జహీర్, ఏఈవో కళారాణి, తదితరులు పాల్గొన్నారు.

పారా లీగల్ వలంటీర్ పోస్టులకు
దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పారా లీగల్ వలంటీర్ల(న్యాయసేవ సహాయకులు)గా పనిచేయడానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి జడ్జి జీ గీత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మండల న్యాయసేవాధికార కమిటీలు గూడూరు, కోవూరు, కావలి, ఆత్మకూరు, వెంకటగిరి, కోట, సూళ్లూరుపేట, నాయుడు పేట, ఉదయగిరిలో పారా లీగల్ వలంటీర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి ఇంటర్, ఆపైన విద్యార్హత కలిగిన వారు అర్హులన్నారు. ఒక సంవత్సర కాలపరిమితితో భర్తీ అయ్యే ఈ పోస్టులకు ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నిర్ణయించిన గౌరవ వేతనాన్ని అందిస్తామని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను చైర్మన్ కం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యాయసేవా సదన్, డిస్ట్రిక్ట్ కోర్టు కాంపౌండ్, నెల్లూరు చిరునామాకు రిజిస్టర్ పోస్టు ద్వారా మాత్రమే పంపాలని సూచించారు. దరఖాస్తులు ఈనెల 26 సాయంత్రం 5గంటలలోగా తమకు చేరేలా పంపాలని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికలు జరుగుతాయని, పూర్తి వివరాలకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులు, అంగన్‌వాడీ సేవకులు, లా, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నేడు ఛత్రపతి జయంతి



విలేకరుల సమావేశంలో ఉత్సవ బ్యాడ్జీలు చూపుతున్న కాకు మురళీరెడ్డి, కమిటీ సభ్యులు

నెల్లూరు (సాంస్కృతికం) ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం నెల్లూరులో నిర్వహిస్తున్నట్లు ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కాకు మురళీరెడ్డి తెలిపారు. ఈ వేడుకలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. నెల్లూరు నగరంలోని కమిటీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 4గంటలకు వైఎంసీఏ మైదానం నుంచి జయంతి ఉత్సవ ఊరేగింపు ప్రారంభమవుతుందని తెలిపారు. వీఆర్‌సీ, గాంధీబొమ్మ, శివాజీ సెంటర్, ఏసీ సెంటర్, నర్తకి సెంటర్, కనకమహల్ ప్రాంతాల మీదుగా తిరిగి వైఎంసీఏ గ్రౌండ్‌కు ఊరేగింపు చేరుతుందన్నారు. ప్రజలు, శివాజీ అభిమానులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, కార్యక్రమ కన్వీనర్ అశోక్ నాయుడు, కార్యదర్శి మధురెడ్డి, సభ్యులు సోలేటి వెంకటేశ్వర్లు, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణలో
అధికారులకు చుక్కెదురు

● భూమిని లీజుకు ఇచ్చేందుకు అంగీకరించని గ్రామస్థులు

సీతారామపురం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సింగారెడ్డిపల్లె గ్రామ పంచాయతీలో మంగళవారం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో అధికారులకు చుక్కెదురైంది. వివరాలిలా ఉన్నాయి. ఆర్డీవో పావని అధ్యక్షతన విండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు తెల్లరాయి మైనింగ్ కోసం మేత పోరంబోకు భూమి 20 సంవత్సరాలు లీజుకు ఇవ్వడంపై ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మాట్లాడుతూ తెల్లరాయి మైనింగ్ కోసం మేత పోరంబోకు భూమిని లీజుకు ఇవ్వడం వల్ల పశువుల మేతకు భూమి లేకుండా పోతుందని, జీవనాధారం కోల్పోతామని, అందువల్ల భూమిని ఇవ్వమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈమేరకు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణారెడ్డి, ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి రాంనాథరెడ్డి, ఆర్ఐ శ్రీనివాసులు, ఈఆర్వో వంశీ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఆర్డీవో పావని

మా భూముల జోలికొస్తే ఉద్యమిస్తాం

● కరేడు గ్రామస్థుల ఆగ్రహం

ఉలవపాడు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక అభివృద్ధి నెపంతో సారవంతమైన భూములు లాక్కోవాలని చూస్తే ప్రజా ఉద్యమం చేపడతామని కరేడు గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీపీసీఎల్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం భూసేకరణ చేపడుతుందని వదంతులు వస్తుండటంతో మంగళవారం వారు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మిరియం శ్రీనివాసులు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీర ప్రాంతంలోని గ్రామాలను నామరూపాలు లేకుండా భారత్ పెట్రోలియం సంస్థకు కట్టబెట్టె ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆగమేఘాల మీద భూ సర్వే చేయిస్తున్నారని సారవంతమైన, విలువైన భూములు పోగొట్టుకోవడానికి సిద్ధంగా లేమని తీరప్రాంతం గ్రామాల ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలకు ఐదుగురు గైర్హాజరు

వెంకటాచలం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలో మంగళవారం జరిగిన డిగ్రీ రెండవ, ఐదవ సెమిస్టర్ మెగా సప్లిమెంటరీ పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వాహణాధికారి డాక్టర్ సీహెచ్ వెంకట్రాయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 216 మంది విద్యార్థులకు 211 మంది హాజరయ్యారన్నారు.

ప్రాక్టికల్స్‌కు 2,701 మంది హాజరు

నెల్లూరు(విద్య), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు జరుగుతున్న ప్రయోగ పరీక్షలకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 2,701 మంది హాజరయ్యారు. ఉదయం సెషన్‌లో 1,463 మందికి 1,441 మంది హాజరు కాగా 22 మంది గైర్హాజర య్యారు. మధ్నాహ్నం సెషన్‌లో 1289 మందికి 1260 మంది హాజరుకాగా 29 మంది గైర్హాజరయ్యారు. ఆర్‌ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు రెండు, డీవీఈవో మూడు, డీఈసీ సభ్యులు ఐదు, ఫ్లయింగ్ స్క్వాడ్ 8 కేంద్రాలను పరిశీలించారు.

సోమశిలలో 62.209 టీఎంసీల నిల్వ

అనంతసాగరం ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశ యానికి ఎగువ నుంచి మంగళవారం 771 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా, 62.209 టీఎంసీల నిల్వ ఉంది. దిగువ కండలేరుకు 200, డెల్టాకు 2,800, ఉత్తర కాలువకు 650, దక్షిణ కాలువకు 350, 6వ నెంబరు క్రస్ట్‌గేట్‌తో 2,600, పవర్ టెన్నల్ నుంచి 2,400 క్యూసెక్కులు డెల్టాకు సరఫరా చేస్తున్నారు.

అంగన్‌వాడీలకు 'జ్ఞానజ్యోతి' శిక్షణ

నెల్లూరు(విద్య), (ఆంధ్రజ్యోతి) : సమగ్రశిక్ష ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు జ్ఞానజ్యోతి శిక్షణను మంగళవారం ప్రారంభించారు. నెల్లూరులోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఎస్ఎస్ఏ అకడమిక్ మానటరింగ్ అధికారి జీ సుధీర్‌బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో ఆట ఆధారిత అభ్యసన వాతావరణం కల్పించడమే ఈ శిక్షణ లక్ష్యమన్నారు. దీనిని అంగన్‌వాడీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈవో ఆర్ మురళీధర్, రీసోర్స్ పర్సన్లు జే రామ్మోహన్, ఆర్ హారతి, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసుల దాడి

కావలి రూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): చెన్నాయపాలెంలోని బెల్టు దుకాణంపై మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. అనధికారికంగా మద్యం అమ్ముతున్న మర్రి గోవిందరావును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 12మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ దేవిక, సిబ్బంది పాల్గొన్నారు.

తుఫాన్ వాహనం బోల్తా

- పల్నాడు జిల్లాకు చెందిన నలుగురికి గాయాలు

కావలి రూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక ముసునూరు జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. పోలీసుల, బాధితుల వివరాల మేరకు.. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన రాజశేఖర్‌తో పాటు 11మందితో తుఫాన్ వాహనంలో తిరుమలకు బయలుదేరారు. దర్శనాంతరం సోమవారం రాత్రి 11గంటల సమయంలో తిరుమల నుంచి స్వగ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యలోని ముసునూరు సమీపంలో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తాపడింది. ప్రమాదంలో రాజశేఖర్, పద్మావతి, దివ్య, వెంకట్రావ్‌లు స్వల్పంగా గాయపడ్డారు. వారిని హైవే అంబులెన్స్‌లో ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	100
లేయర్ లైవ్	75
స్కిన్ చికెన్	184
స్కిన్‌లెస్	206
లేయర్	127

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.8226
వెండి కిలో ధర	రూ. 99,100
వెండి ఒక గ్రాము	రూ.102.10

చెవుడు పోతుందని చెప్పి వృద్ధుడి వద్ద రూ. లక్షల స్వాహా

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తాను చెప్పిన మందులు వాడితే చెవుడు పోతుందని ఓ వృద్ధుడిని నమ్మించి రూ.లక్షలు స్వాహా చేసిన నిందితులపై సంతపేట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. నగరంలోని గుప్తాపార్క్ సెంటర్‌కు చెందిన ఓ వృద్ధుడు స్థానికంగా చిల్లర దుకాణం నిర్వహిస్తున్నాడు. ఆయనకు చెవుడు. ఆయనకు కృష్ణ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. ఆయుర్వేద మందులు వాడగా, తన తండ్రికి చెవుడు నయం అయిందని నమ్మించాడు. ఈ క్రమంలో తొలుత వృద్ధుడు రూ.95 వేలను మందుల కోసం ఇచ్చాడు. ఆ తర్వాత తన అన్న అంటూ విజయ్‌ని పరిచయం చేశాడు. అతను వృద్ధుడికి కొన్ని ఆకులు, మూలికలు ఇస్తూ చెవుడు నయం అవుతుందని మాయమాటలు చెబుతూ వచ్చాడు. ఇటీవల ఆ వృద్ధుడిని శోధన్‌నగర్‌లోని ఓ ఆయుర్వేద దుకాణం వద్దకు తీసుకెళ్లి అతడి వద్ద నుంచి రూ.4.25 లక్షలు తీసుకొని కొన్ని మందులు తీసిచ్చారు. ఇంటికి వచ్చి మందులు ఎలా వాడాలో చెబుతామని చెప్పి వారిద్దరూ అక్కడ నుంచి పరారయ్యాడు. అప్పటి నుంచి వారి జాడ కన్పించలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఉండటంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు మంగళవారం రాత్రి సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో రౌడీషీటర్ వీరంగం

నగరానికి చెందిన ఓ రౌడీషీటర్ తన స్నేహితుడితో కలిసి మంగళవారం పొదలకూరు రోడ్డులోని ఓ మద్యం దుకాణం పక్కనే ఉన్న కూల్‌డ్రింక్ షాపులో ఫూటుగా మద్యం సేవించాడు. అనంతరం వీరంగం చేసి ఓ యువకుడిపై దాడి చేశారు. సమాచారం అందుకున్న దర్గామిట్ట ఎస్ఐ రమేష్‌బాబు,సిబ్బంది అక్కడికి చేరుకునేలోపే వారు పరారయ్యారు.

'పల్లె పండగ'కు పైసలేవి!?

- రెండు నెలలుగా ఆగిన చెల్లింపులు
- ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లు



ఉదయగిరిలోని బాలాజీనగర్‌లో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు

ఉదయగిరి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : పల్లె పండగకు కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణాలు దాదాపు పూర్తయినా బిల్లుల చెల్లింపుల్లో మాత్రం జాప్యం నెలకొంది. రెండు నెలలుగా బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఎదురుచూస్తున్నారు. పల్లెల్లో సీసీ రోడ్ల నిర్మాణం కోసం 'పల్లె పండుగ' పేరుతో పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఉదయగిరి నియోజకవర్గంలో తొలి విడతగా 334 పనులకు రూ.19.24 కోట్లు, మలి విడతగా 44 సిమెంట్ రోడ్లకు రూ.3.88 కోట్లు మంజూరయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారులు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే సిమెంట్‌రోడ్లుగా అభివృద్ధి చేశారు. దీంతోపాటు పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకొంటోంది. ఉపాధి హామీ పథకంలో నిధులు పుష్కలంగా ఉండటంతో కాంట్రాక్టర్లు సైతం ఆగమేఘాలపై పనులు చేపట్టారు. కొందరు అప్పులు తెచ్చి మరీ పనులను డిసెంబరులోనే పూర్తి చేశారు.

2 నెలలుగా ఎదురుచూపు

గతేడాది అక్టోబరులో పల్లె పండగ కార్యక్రమం ప్రారంభమైంది. తొలి విడత మంజూరైన 334 సిమెంట్ రోడ్ల నిర్మాణాల్లో 329 నిర్మాణా లను కాంట్రాక్టర్లు పూర్తి చేశారు. వాటికి సంబంధించి ఇప్పటి వరకు రూ.4 కోట్లు మాత్రమే బిల్లుల చెల్లింపులు జరిగాయి. మలివిడత మంజూరైన 44 సిమెంట్‌రోడ్ల నిర్మాణాల్లో సైతం 30 నిర్మాణాలను పూర్తి చేశారు. అయితే వీటికి బిల్లుల చెల్లింపు జరగలేదు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రెండు నెలలుగా బిల్లుల చెల్లింపుల నిలిచిపోవడంతో వడ్డీలు పెరిగిపోతున్నాయని కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సత్వరమే స్పందించి బిల్లుల మంజూరుకు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

త్వరలోనే బిల్లుల చెల్లింపులు

ఉదయగిరిలో 378 సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే సురేష్ మంజూరు చేయించారు. ఇప్పటికే 359 మట్టి రోడ్లను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేశాం. మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. పూర్తయిన పనుల బిల్లులను అప్‌లోడ్ చేశాం. త్వరలోనే కాంట్రాక్టర్ల ఖాతాల్లో బిల్లులకు సంబంధించి నగదు జమ అవుతుంది.

- సీహెచ్ మణికుమార్, పంచాయతీరాజ్ డీఈ, ఉదయగిరి

అడ్డగోలుగా రోడ్డు మార్జిన్ ఆక్రమణల తొలగింపు..!

- మార్కింగ్‌కు తిలోదకాలు
- లోకాయుక్తను తప్పుదోవ పట్టించిన అధికారులు



మార్కింగ్ వేసిన ప్రకారం తొలగించని ఆక్రమణలు

విడవలూరు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): లోకాయుక్త ఆదేశాల మేరకు మంగళవారం ఆర్‌అండ్‌బీ అధికారులు చేపట్టిన విడవలూరు రోడ్డు మార్జిన్‌లో ఆక్రమణల తొలగింపు అడ్డగోలుగా చేపట్టారన్న విమర్శలు వ్యక్తమవుతోన్నాయి. ప్రలోభాలకు తలొగ్గి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలు వినపడుతోన్నాయి. రెవెన్యూ అధికారులు సర్వే చేసి వేసిన మార్కింగ్ ప్రకారం ఆక్రమణలు తొలగించకుండా లోకాయుక్తను తప్పుదోవ పట్టించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని గృహాలు, దుకాణాలకు రెవెన్యూ అధికారులు వేసిన మార్కింగ్ తుడిపేసి వారికి ఇష్టం వచ్చిన చోట గుర్తులు వేశారని, ఈ విషయం రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ తెలిసినా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించారని, దీనిపై విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. వాస్తవానికి విడవలూరు పంచాయతీ పరిధిలో రహదారి ఆక్రమణలకు గురై కుంచించుకుపోవడంతో వాహనదారులు ప్రమాదాల కు గురవుతోన్నారని 2021లో ఓ వ్యక్తి లోకాయుక్తని ఆశ్రయించారు. దీనికి స్పందించిన లోకాయుక్త రోడ్డు మా ర్జిన్‌లో ఉన్న ఆక్రమణలను తొలగించాలని సంబంధిత అధికారు లను ఆదేశించింది. దీంతో రెవెన్యూ, పంచాయతీ అధికారులు సర్వే చేసి మార్కింగ్ వేశారు. రెవెన్యూ అధికారులు వేసిన మార్కింగ్ ప్రకారం రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈనెల 12న ఆక్రమణలను తొలగిస్తామని ఆక్రమణదారులకు నోటీసులను జారీ చేశారు. అయితే బాధితుల వినతితో మంగళవారం భారీ పోలీసు బందోబస్తు నడుమ మూడు ఎక్స్‌కవేటర్‌లతో ఆక్రమణలను తొలగింపునకు చర్యలు చేపట్టారు.

ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులు

విడవలూరు పంచాయతీ పరిధిలో జరిగిన రోడ్డు మార్జిన్ ఆక్రమణల తొలగింపు ఒకచోట మార్కింగ్ ప్రకారం, మరో చోట మార్కింగ్‌ను వదిలి ఇష్టం వచ్చిన వరకు ఆక్రమణలు తొలగించారు. కొంత మంది ఆక్రమణదారులు రెవెన్యూ అధికారులు వేసిన గుర్తులను చేరిపివేసి వారికి ఇష్టం వచ్చిన చోట గుర్తులు వేసుకున్నారు. ఈ విషయం స్థానికులు కొందరు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పటిపట్టనట్లు వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న అవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, చిత్రంలో వివిధ సంఘాల నాయకులు

అన్ని వర్గాలకు విద్యతోనే దేశాభివృద్ధి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : సమాజంలోని అన్ని వర్గాలకు విద్య చేరువైతేనే దేశాభివృద్ధి సాధ్యమని పలు సంఘాల నాయ కులు వెల్లడించారు. మంగళవారం నెల్లూరులోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమా వేశం జరిగింది. ఆ కమిటీ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబరు 117వల్ల దేశంలోనే ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. సీఐటీయూ జిల్లా నేత సతీష్ మాట్లాడుతూ విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారని, పేదల పిల్లలు చదువుకు దూరం అవుతున్నారన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమారి, మస్తాన్‌బీ మాట్లాడుతూ మోడల్ స్కూళ్ల పేరుతో మూడు కిలోమీటర్ల దూరంలో పాఠశాలలు పెడితే విద్యార్థులు బడి మానేసే అవకాశం ఉందని, స్థానిక పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందించాలని కోరారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బీపీ నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం మారినా ఇంతవరకు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక పోవటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జీవన్, జమాతే ఇస్లామి హింద్ నాయకుడు నవీద్, విశ్రాంత ఉపాధ్యాయులు నబీవుల్లా, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తులు కాపాడాలి

- సీపీఐ, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆందోళన
- అధికారుల తీరుపై మండిపాటు



తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న ఆందోళనకారులు

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తులను కాపాడాలంటూ మంగళవారం సీపీఐ, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు కనియంపాడు సమీపంలో నరికివేతకు గురైన జామాయిల్ భూములను పరిశీలించి అక్కడే కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దారు కార్యాలయం, పోలీసు స్టేషన్ల ఎదుట నిరసన చేపట్టడంతో పాటు తహసీల్దారు గది వద్ద బైఠాయించి నినాదాలతో హోరెత్తించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కనియంపాడు, భాస్కరాపురం గ్రామాల సమీపంలోని 150 ఎకరాల్లో సాగులో ఉన్న జామాయిల్ చెట్లను రెండు నెలలుగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నరికి స్వాధీనం చేసుకుంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. రూ. కోట్ల ఆస్తిని దోచుకుంటున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తహసీల్దారు, ఎస్ఐ, సీఐడీ అధికారులపై చర్యలు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో పాటు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి ఆస్తుల పరిక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కోరతామన్నారు. కాగా, తిరుగు ప్రయాణంలో రహదారిపై వెళుతున్న జామాయిల్ లారీని ఆందోళనకారులు అడ్డుకొని ప్రశ్నిస్తుండగా అక్కడికి టీడీపీ నాయకులు చేరుకోవడంతో ఇరువర్గీయుల నడుమ తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకోవడంతో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపై ఓ నాయకుడు దాడికి పాల్పడినట్లు తెలిసింది. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

తోటలచెరువుపల్లిలో ఇరువర్గాల ఘర్షణ

- ఒకరికి గాయాలు
- 11మందిపై కేసు నమోదు



చికిత్స పొందుతున్న ప్రసాద్

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తోటల చెరువుపల్లిలో ఇరువర్గాల నడుమ జరిగిన ఘర్షణలో ఒకరికి గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పులి ప్రసాద్, దొడ్లా మౌలాలీ వర్గీ యుల నడుమ సోమవారం రాత్రి వాగ్వివాదం జరిగింది. ఈనేపథ్యంలో దొడ్లా మౌలాలీ అందించిన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మంగళవారం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పులి ప్రసాద్‌పై మరోమారు వాదనకు దిగిన మౌలాలీ వర్గీయులు దాడికి పాల్పడంతో ప్రసాద్‌కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కుటుంబీకులు అతన్ని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామానికి చేరుకున్న ఎస్ఐ రఘునాథ్ విచారణ చేపట్టి ఇరువర్గాల ఫిర్యాదు మేరకు 11మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సమీక్షలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, పక్కన ఏడీఎంహెచ్‌వో ఖాదర్‌వలి, ఇతర వైద్యాధికారులు

ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఎదగనిద్దాం

- స్కానింగ్ కేంద్రాల నిర్వాహకుల సమీక్షలో డాక్టర్ సుజాత

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఆడపిల్లలను పుట్టని ద్దాం .. వారిని ఎదగనిద్దాం.. చదివిద్దాం అనే లక్ష్యంతో భ్రూణ హత్యలను పూర్తిగా నివారించేలా స్కానింగ్ కేంద్రాలు నడుచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత హెచ్చరించారు. మంగళవారం డీఎం హెచ్‌వో కార్యాలయంలో స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు, కమిటీ సభ్యుల తో సమీక్ష జరిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్వే ప్రకారం లింగ నిష్పత్తి ప్రతి 1000 మంది బాలురకు 1011 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే ఈ లింగనిష్పత్తిలో జిల్లా నాల్గవ స్థానంలో ఉందన్నారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల తనిఖీకి తొమ్మిది మంది అధికారులను నియమించినట్లు తెలియచేశారు. స్కానింగ్ కేంద్రాలు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రాగిణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి, డీఐవో డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ సర్థార్‌సుల్తార్, డాక్టర్ కిరణ్, డాక్టర్ దయాకర్, డెమో కనకరత్నం, డీఎస్పీ రామారావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బ్రిజిత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరికి ఏడాది జైలు

నెల్లూరు (లీగల్), ఫిబ్రవరి 18 : తోటపల్లి గూడూరు మండలం కోలిదిబ్బ గ్రామంలో రెండు వర్గాలు పరస్పరం దాడి చేసుకున్న కేసులో నేరం రుజువు కావడంతో ఇరువర్గాలకు చెందిన నెట్రంబాక కల్యాణ్, లేబూరు శేషయ్య అనే నిందితులకు ఏడాది చొప్పున జైలు శిక్ష, రూ.ఐదు వేల జరిమానా విధిస్తూ నెల్లూరు మొదటి తరగతి స్పెషల్ రైల్వే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ పాలమంగళం వినోద్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు... కోలిదిబ్బ గ్రామంలో 2019లో ఇంటి దారి విషయమై కల్యాణ్, శేషయ్య కుటుంబాల మధ్య గొడవ జరిగి దాడి చేసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదుతో పోలీసు కేసులు నమోద య్యాయి. విచారణలో నేరం రుజువు కావడంతో కల్యాణ్, శేషయ్యకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు. మిగిలిన నిందితులైన నెట్రంబాక సురేంద్ర, లేబూరు అరవింద్, నెల్లూరు పోలయ్య కు ఒక్కొక్కరికి రూ.వెయ్యి వంతున జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ లీలా కుమారి వాదించారు.

అవధూత కాశినాయన కుటుంబ సభ్యుడి మృతి



మున్నేళ్లి బాలిరెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి

సీతారామపురం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బెడుసుపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, అవధూత కాశిరెడ్డి నాయన కుటుంబ సభ్యుడు మున్నేళ్లి బాలిరెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. బెడుసుపల్లి గ్రామంలో నిర్వహించిన బాలిరెడ్డి అంత్యక్రియలకు విజయరామిరెడ్డి హాజరై నివాళులు అర్పించారు. ఆయనతోపాటు మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, జిల్లా అధికార ప్రతినిధి సింగాల నాగేశ్వరావు, ఇతర టీడీపీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, SENTHIL KIRTHIKA W/o JAGANATHAM SENTHIL (Old Name) resident of Door No. 20/1A-8-55/7, MANUMASIDDI NAGAR, Nellore, SPSR Nellore Dt. (A.P), I have changed my name as SENTHIL KUMAR KIRTHIKA W/o JAGANATHAN SENTHIL KUMAR (New Name)

AJR-908

CHANGE OF NAME

I, JAGANATHAM SENTHIL (Old Name) resident of Door No.20/1A-8-55/7, MANUMASIDDI NAGAR, Nellore, SPSR Nellore Dt.(A.P), I have changed my name as JAGANATHAN SENTHIL KUMAR S/o JAGANATHAN (New Name)

AJR-909

CHANGE OF NAME

I, JAIN KIRAN NAINMAL (Old Name) resident of Door No.18-326-A, FLAT NO.301, SHANKESHWAR TOWER, ACHARI STREET, Nellore, SPSR Nellore Dt.(A.P), I have changed my name as KIRANKUMAR NAINMAL JAIN S/o NAINMAL SARDARMAL JAIN (New Name)

AJR-910

వధువు కావలెను

» డైరెక్ట్ కాంటాక్ట్ / బలిజ / డైవర్స్ / 47 Y / 5'6"/ ఎరుపురంగు / బిజినెస్ / వరునికి మంచి మనస్సున్న వధువు కావలెను. కులం పట్టింపులేదు. సంప్ర: 82775 48621

AJB- 225799

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

మిరప రైతు కుదేలు

- తెగుళ్లతో తగ్గిన దిగుబడి
- మార్కెట్‌లో తగ్గిన ధరలు
- నష్టాల్లో సాగుదారులు

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 18ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం కష్టించిన మిరప రైతుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. తెగుళ్ల, చీడపీడలకు తోడు మార్కెట్‌లో ధరలు పతనం మిరప రైతులను కుంగదీశాయి. అప్పులకు వెనుకాడకుండా మిరపసాగు చేసి నష్టాలు మూటక ట్టుకున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని శాఖవరం, వలేటివారి పాలెం, బడేవారిపాలెం, శామీరపాలెం, పోకూరు, కాకుటూరు, నూకవరం, పోలినేనిపాలెం జమీన్‌ఉప్పలపాడు,అంకభూపాలపురం, రామచం ద్రాపురం, చుండి, అమ్మపాలెం, బంగారక్క పాలెం తదితర గ్రామా ల్లో 700ఎకరాల్లో గతేడాది సెప్టెంబరు నెలలో రైతులు తేజ, బాడిగి తదితర రకాలను సాగు చేశారు. మొక్కలు నాటినప్పటి నుండి ఎరువులు, మందులు పిచికారీ చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకున్నారు. వాతావరణలో వచ్చిన మార్పులతో తామర, నల్లి, తెగుళ్ల పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. కాయ దశ సమయంలోను తుఫాను ప్రభావంతో కాయపై మచ్చ ఏర్పడింది. దీంతో కాయ నాణ్యత దెబ్బతిని తాలుశాతం పెరిగింది. పంట కోతలతో సమానంగా కాయ గ్రేడింగ్‌కు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు ఈ ఏడాది తేజ రకం ఎకరానికి 10 నుంచి 15 క్వింటాళ్ల మించి దిగుబడులు రావని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరం సాగుకు రూ.లక్షన్నరకు పైగా ఖర్చు అయ్యిందని వాపోతున్నారు. రెండేళ్ల నుంచి ధరలు రైతులను కోలుకోలేని దెబ్బ తీసింది. గత ఏడాది పంట దిగుబడి వచ్చే సమయానికి ధరలు అమాంతం పతనం కావడంతో చాలామంది రైతులు మిర్చిని ఏసీ గోడౌన్‌ల్లో నిల్వ చేసుకున్నారు. మంచి ధర వస్తే విక్రయిం చాలని ఎదురుచూసి చివరికి వారికి ధరలు మరింత తగ్గాయి. రెండేళ్ల క్రితం వరకూ తేజ రకాలు క్వింటాకు రూ.22వేల నుంచి రూ.26వేల వరకూ ధర పలికేది. అయితే ప్రస్తుతం సగం ధర కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ధరలకు పెట్టుబడి, ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదని మిర్చి రైతులు చర్చించుకుంటున్నారు. ఇలా అయితే అప్పులు ఎలా తీర్చాల్లో అర్థం కావడం లేదంటున్నారు. అధికారులు స్పందించి మిరపకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



బండివారిపాలెంలో ఎండబెట్టిన మిరపకాయలు

న్యూస్ బాక్స్

పరీక్ష కేంద్రం తనిఖీ

కందుకూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):స్థానిక వివేకా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎంబీఏ మూడో సెమిష్టర్ పరీక్షా కేంద్రాన్ని ఆంధ్రకేసరి యూనివర్సిటీ (ఏకేయూ) రిజిస్ట్రార్ హరిబాబు మంగళవారం తనిఖీ చేశారు. సింగరాయకొండ అభినవ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ విద్యార్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆటపాటలతో చదువు

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీకేంద్రాలకు వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు ఆట పాటలతో విద్యనందించాలని హైస్కూల్ హెచ్‌ఎం కమల్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక హైస్కూల్‌లో కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జునరావు, సూపర్‌వైజర్ సునీత పాల్గొన్నారు.

నేడు ర్యాలీ

కందుకూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం సాయంత్రం 4 గంటలకు అంకమ్మ ఆలయం నుంచి పామూరు సర్కిల్ వరకు హిందూ బంధువుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డాక్టరు మల్లికార్జున మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు దరఖాస్తుల పరిశీలన

ఉదయగిరి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక స్త్రీశక్తి భవనంలో బీసీ కార్పొరేషన్ రుణాలకు అందిన దరఖాస్తులను పరిశీలిస్తామని ఎంపీడీవో అప్పాజీ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. 30రుణాలకు 322 దరఖాస్తులొచ్చాయన్నారు.

ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు

శకునాలపల్లి, వెంగళరావునగర్, బండగానిపల్లి, జీ.చెరువుపల్లి, నేలటూరు, కృష్ణంపల్లి,అప్పసముద్రం, తిరుమలాపురం కొండాయపాళెం, ఉదయగిరి-1,2,3 గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. కేంద్రాలు మంగళవారం నుంచి 28వరకు పని చేస్తాయన్నారు.

శిక్షణ తరగతులు

ఉదయగిరి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండల అంగన్‌వాడీ కార్యకర్తలకు మొదటి విడతగా నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 శ్రీనివాసులు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ బాలకేశవులు, రిసోర్సుపర్సన్‌లు ఫణికుమార్, సుబ్బారెడ్డి, సారధి పాల్గొన్నారు.

భూ కబ్జాకు అడ్డుకట్ట

అనంతసాగరం ఫిబ్రవరి 18(ఆంధ్ర జ్యోతి):మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో కొందరు మంగళవారం ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నానికి రివెన్యూ సిబ్బంది అడ్డుకట్ట వేశారు. ఎక్స్‌కవేటర్‌తో ముళ్ల పొదలు తొలగిస్తుండగా సమాచారం అందుకొని భూమి కబ్జాను అడ్డుకున్నారు.

స్థలాల ఆక్రమణపై ఫిర్యాదు

ఉదయగిరి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): గండిపాళెం సమీపంలోని 158 సర్వేనెంబర్‌లో ఎస్సీలకు కేటాయించిన ఇంటి స్థలాలను కొందరు నకిలీ పట్టాలు సృష్టించి ఆక్రమిస్తున్నారని మంగళవారం గ్రామ ఎస్సీలు తహసీల్దారు సుభద్రకు ఫిర్యాదు చేశారు. తమకు మంజూరు చేసిన స్థలాలను అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

మెలకువలు పాటించాలి

ఉదయగిరి: వరి సాగులో రైతులు తగిన మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తావనిఇ వ్యవసాయాధికారి ఆంజనేయుల నాయక్ సూచించారు. మంగళవారం అప్పసముద్రం, కొండాయపాళెంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు.

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే కాకర్ల

కొండాపురం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. అంధత్వ నివారణలో భాగంగా స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులకు మంగళవారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైద్యశాఖ గతంలో అంధత్వ సమస్య ఉన్న విద్యార్థులకు పరీక్షించి 127మందికి సమస్య ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సూచనలతో వ్యక్తిగతంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల వసతికోసం (డార్మిటరీ) నూతన భవనం మంజూరు చేసిందన్నారు. అలాగే మెయిన్‌గేటు నుంచి లోపలికి వచ్చేందుకు సీసీరోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరరావు, మండల మాజీవైస్ చైర్మన్ చంద్రబా బునాయుడు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, మాజీ కన్వీనర్ బొట్లగుంట హరిబాబు, తెలుగు యువత మండలాధ్యక్షుడు దాసరి అశోక్, రైతు కార్యదర్శి రమేష్, గుడవళ్లూరు సర్పంచ్ మాచర్ల, టెలికాంబోర్డు మెంబరు టీ.అనూష, టీడీపీ జాగర్లమూడి శ్రీను, కుంకు మోహనరావు, కేజీబీవీ ప్రిన్సిపల్ జయంతి పాల్గొన్నారు.



కంటి అద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల

మండలాభివృద్ధికి సహకరించండి

అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. మండలాభివృద్ధికి సహకరించాలంటూ కోరారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు పెంచేందుకు క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించి పనిచేసే లేబర్ సంఖ్యను పెంచేందుకు కృషిచేయాలన్నారు.

భగవంతుడి సేవలో భాగస్వాములవుదాం: ఎమ్మెల్యే దగుమాటి

- శ్రీవారి బ్రహ్మోత్సవాల నిర్వహణపై అన్నిశాఖల అధికారులతో సమావేశం
- మార్చి 9 నుంచి 15 వరకు తిరునాళ్ల నిర్వహణ

బిట్రగుంట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 9వ తేదీ నుంచి 15వరకు జరుగనున్నాయని.. ఈ ఏడు రోజులు బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు అన్నివసతులు కల్పించేలా అన్నిశాఖల అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో కలిసి పనిచేయాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కోరారు. మంగళవారం కావలి ఆర్డీవో వంశీకృష్ణ ఆధ్వర్యంలో అన్నిశాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటుతో పాటు ముంగమూరు జాతీయ రహదారి నుంచి కొండబిట్రగుంట వరకు ఉచిత సర్వీస్ ఏర్పాటు చేస్తామన్నారు. పారిశుధ్యంపై కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌తో మాట్లాడి అదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పండితుల సూచనల మేరకు ఆలయ మహాప్రాకారం, రాజగోపురాల నిర్మాణ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందన్నారు. తూర్పు రాజగోపురం వద్ద మండపం, కోనేటికి మెట్లు, కొండపై వాహనశాలల నిర్మాణం, కొండకింద అదనపు అతిథి భవనాలు నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్, ఆలయ ఈవో రాధాకృష్ణ, తహసీల్దారు సురేష్‌బాబు, ఎంపీడీవో సుబ్రమణ్యం, ఆలయ మాజీ పాలక మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఉత్సవ ఉభయకర్తలు నాగేశ్వరావు, వెంకటేశ్వరరెడ్డి, విజయకుమార్ యాదవ్, కే.వెంకా రెడ్డి, వై.వేంకటేశ్వర్లురెడ్డి, బీజేపీ నేత కే.బ్రహ్మానందం, ఆర్.రం గయ్య యాదవ్, ఆర్.పద్మారెడ్డి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి

విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన

సంగం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) మండలంలోని పడమటిపాళెం రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ లక్ష్మీ మాదవి పోషకాహార ధాన్యాలు, విలువ ఆధారిత ఉత్పత్తులపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించే వరి ధాన్యాన్ని కల్లాల్లోనే నేరుగా విక్రయించే దానికంటే పాలిష్ తక్కువగా పట్టి ప్యాకింగ్ చేసి విక్రయిస్తే మంచి ధర వస్తుందన్నారు. అదేవిధంగా సేంద్రియ ఎరువులతో పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వస్తుందని తెలిపారు. అలాగే వేరుశెనగను నూనె ఆడించి నూనె, అందులో వచ్చే చెక్కను విడివిడిగా విక్రయిస్తే మంచి లాభాలు వస్తాయన్నారు. అదేవిధంగా జొన్నలు, రాగులు పండించే రైతులు కూడా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి విక్రయిస్తే లాభాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్‌లు సురేఖ దేవి, హసీనాబాను, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

ఉదయగిరి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు వైద్యశాలలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న రూ.3.50 లక్షల నిధులతో వైద్యశాలకు అత్యవసరమైన పనులు చేపట్టాలని సూచించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఆత్మకూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో పొందుపరిచిన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఎన్.సంతోష్‌కుమార్ కోరారు. పట్టణంలోని ఏసీఎస్ ఆర్.కాలనీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా లేదంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేసిన నేపథ్యంలో మంగళవారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. తనిఖీ నిమిత్తం పాఠశాలకు వచ్చిన ఎంఈవో జ్యోతికి ఆయన సమస్యలను విన్నవించారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు ఏలూరు ప్రసాద్, శ్రీనివాసులు, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశం బహిష్కరణ

ఏఎస్ పేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీటీసీలందరూ బహిష్కరించారు. సమావేశంలో 15వ ఆర్థిక సం ఘం నిధుల గురించి పలువురు ఎంపీటీసీలు ఎంపీడీవో ప్రసన్నకుమారిని ప్రశ్నించడంతో రెండు రోజులలో తెలుపుతామని సమాధానం ఇచ్చారు. మార్చి నెలలోగా నిధులు వినియోగించుకోలేకపోతే వృథా అవుతాయని,ఎంపీపీ పద్మజారెడ్డి తెలిపారు.

వామపక్షాల రౌండ్‌టేబుల్ సమావేశం

కందుకూరు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం కందుకూరులో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పి.మాల కొండయ్య, సురేష్‌బాబు, ఎస్‌ఏ గౌస్‌లు మాట్లాడారు. బడ్జెట్‌తో సామాన్య, మధ్యతరగతి ప్రజలు మేలు జరగడం లేదన్నారు. ఈ మేరకు ఈనెల 22న సాయంత్రం 4గంటలకు ఎన్జీఓ హోంలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలోని మద్యం దుకాణాన్ని మరోప్రదేశంలోకి తరలించే చర్య తీసుకోవాలని తీర్మానించారు. సమావేశంలో మోహన్, హుస్సేన్, మురళి పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి

బిట్రగుంట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఇంకుడుగుంతలు ఏర్పాటు చేస్తే వ్యర్థమైన నీరు రోడ్లపై పారకుండా ఉండటంతో పాటు భూగర్భజలాలు పెరుగుతాయని జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని తెలిపారు. కొండబిట్రగుంట గిరిజన కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంతలను పరిశీలించి మాట్లాడారు. వీటితో కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందించే ఆర్థికసాయంపై స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసులు, టీడీపీ నాయకులు రావి విజయ్‌కుమార్ యాదవ్, గిరిజన నేత అశోక్, మారుతి ఉన్నారు.

చెరువుల ఆక్రమణల పరిశీలన

బిట్రగుంట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కోవూరుపల్లి పంచాయతీ పరిధిలోని చెరువు ఆక్రమణకు గురైయిందని దళిత నేత ఎస్.మల్లి ఫిర్యాదు మేరకు మంగళవారం మండల సర్వేయర్ శ్రీనివాసులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మల్లి మాట్లాడారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరు చెరువు భూములను ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కట్టడాలను పరిశీలించిన సర్వేయర్ నివేదికను తహసీల్దారుకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు ఇందుపూరు రమోహన్‌రెడ్డి, నాటకరాణి భాస్కర్. నాటకరాణి రంగయ్య ఉన్నారు.

ఉపాధి అక్రమాలు బహిర్గతం

- రూ.4.25 లక్షల రికవరీకి డ్వామా పీడీ ఆదేశం
- కావలిలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

కావలి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీలో మండలంలోని జరిగిన పనుల్లో అక్రమాలు జరిగినట్లు బహిర్గతం అయ్యాయి.2023-24ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులపై డ్వామా పీడీ గంగాభవానీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. కార్యక్రమంలో అన్నిపంచాయతీలలో జరిగిన ఉపాధి పనుల రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో అలసత్వం చూపి తప్పులతడకలుగా రికార్డులు నమోదు చేశారు. డబుల్ జాబ్‌కార్డులు, పనులకు రాకుండా వచ్చినట్లు నమోదు చేయటం, అటెండెన్స్ రికార్డులో సంతకాల ఇలా అనేక రకాలుగా తప్పులు వెలుగుచూశాయి. మండలం మొత్తం మీద రూ.4.25లక్షల అక్రమాలు జరిగినట్లు గుర్తించి వాటి రికవరీకి ఆదేశించారు. అక్రమాలకు బాధ్యులైన వారికి నోటీస్‌లిచ్చారు. వారిచ్చే సమాధానంపై తదుపరి చర్యలు తీసుకోనున్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిణి విజయలక్ష్మీ, డ్వామా అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, స్టేట్ రీసోర్స్‌పర్సన్ వెంకటరెడ్డి, కావలి ఎమ్పీడీవో సీహెచ్. శ్రీదేవి, ఏపీడీ మృదుల, ఏపీవో పెంచలమ్మ, ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయలు అమ్ముకోవచ్చు

కావలి టౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిసరప్రాంత రైతులు పండించిన కూరగాయలను రైతుబజారులో అమ్ముకోవచ్చని స్థానిక రైతుబజారు ఎస్టేట్ అధికారి స్వరూపారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకుల ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

భూములు ఆక్రమిస్తే కేసులు

- ఆర్డీవో పావని

ఉదయగిరి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేయాలని ఆత్మకూరు ఆర్డీవో పావని తహసీల్దారు సుభద్రకు సూచించారు. మంగళవారం ఆమె స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ భూములు ఆక్రమించిన ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేస్తే వాటిని సైతం ఆక్రమణదారులు ధ్వంసం చేస్తున్నారని తహసీల్దారు సుభద్ర ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడంతో అలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు సత్వరమే పరిష్కారమార్గం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు షాజియా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

- ఎన్. విజయ, ఎంపీడీవో



ఉలవపాడు, ఫిబ్రవరి 17 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని గ్రామాల్లో ఉపాధి, 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులకు బాటలు వేస్తున్నట్లు ఎంపీడీవో ఎన్.విజయ తెలిపారు.

ఈ ఇంటర్వ్యూ

? అభివృద్ధి పనులు ఎలా సాగుతున్నాయి ?

! మండలానికి మంజూరైన రూ.3కోట్ల ఉపాధి పనుల నిధులతో గ్రామాల్లో 42 సిమెంట్ రోడ్లు పూర్తి చేశాం. రూ.7లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులతో రామాయపట్నం, ఆత్మకూరు, బద్ధిపూడి గ్రామాల్లో కల్వర్టులు నిర్మించాం.

? పంచాయతీల ఆదాయం పెంచే చర్యలేవీ.

! ఉలవపాడు, కరేడు వంటి మేజర్ పంచాయతీల్లో ఇంటి, కుళాయి పన్నుల రూపంలో, తీర ప్రాంతంలో హేచరీలు, జాతీయ రహదారి పక్కన ఉన్న దాబాలు, పెట్రోల్ బంకుల నుంచి ఆదాయం సమకూరుతుంది. చిన్న పంచాయతీల్లో పన్నుల రూపంలో అల్ప ఆదాయం వస్తుంది.

? సచివాలయం ఉద్యోగుల విధులు నిర్వహణ ఎలా ఉంది.

! వలంటీర్ల వ్యవస్థ లేనందున ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం ఆన్‌లైన్ పనులు సచివాలయం సిబ్బందితోనే చేయిస్తున్నాం. సమయానికి పింఛన్లు పంపిణీ, జియోట్యాగ్, హౌస్‌హోల్డ్ సర్వే, ఆధార్ క్యాంపులు వంటి పనులు చేయిస్తున్నాం. గ్రామ సచివాలయాల అనుబంధ భవనాలను ఆయా శాఖల పరిధిలో ఉపయోగించుకుంటున్నాం.

ప్రతిరైతు విశిష్ట సంఖ్యను రిజిస్టర్ చేయించుకోవాలి



వరిపైరును పరిశీలిస్తున్న కందుకూరు ఏడీఏ అనసూయ

లింగసముద్రం, ఫిబ్రవరి 18 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు విశిష్ట సంఖ్యను రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ తెలిపారు. మంగళవారం ముత్యాలపాడు, పెద పవనిలో మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఆధార్‌కార్డు, పొలం పాసు పుస్తకాల జిరాక్స్‌లతో పాటు ఆధార్ నంబర్ లింక్ అయిన ఫోన్‌ను తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఏఏలు ప్రేమ్‌బాబు, నజీర్ పాల్గొన్నారు.

- కందుకూరు: మాచవరం రైతు సేవాకేంద్రంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయాధికారి వి.రాము తెలిపారు. మోపాడు, మాచవరంలో నిర్వహించిన పొలం పిలుస్తోందిలో పైర్లను పరిశీలించారు. దళారులకు అమ్ముకుని నష్టపోకుండా క్వింటాల్ రూ.2,300లకు ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. రైతులు రైతు సేవాకేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సహాయకుల వద్ద ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్‌లతో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వంశీ, నాగజ్యోతి, వ్యవసాయ సహాయకులు రమణయ్య, రోసిరేచల్ పాల్గొన్నారు.

ఎస్జీటీలకు ఓటుహక్కు కల్పించాలి

- ఆప్టా జిల్లా కార్యదర్శి డేవిడ్‌బాబు

కావలి టౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఓటుహక్కు కల్పించాలని (ఆప్టా) ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డేవిడ్‌బాబు, కంచర్ల మధుసూదన్ రావులు కోరారు. మంగళవారం ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేసి శాసనసభలో తీర్మానం ప్రవేశ పెట్టాలని కోరారు.

ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యం



ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి సర్వే చేస్తున్న బృందం

ఉదయగిరి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): జలజీవన్‌మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యమని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని షబ్బీర్ కాలనీ సమీపంలో ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (వోబీహెచ్‌ఆర్) ఏర్పాటుకు పూణేకు చెందిన సమర్థ్ ఇన్‌ఫ్రాటెక్ సంస్థ బృందం సర్వే చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో షబ్బీర్ కాలనీ, కొండాయపాళెం, బోడబండ, లింగంనేనిపల్లి గ్రామాల్లో వోబీహెచ్‌ఆర్ ట్యాంకులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆ ట్యాంకుల్లో సోమశిల జలాలను నింపి అక్కడినుంచి పైపులైన్‌ల ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేస్తారన్నారు. మార్చి 15వ తేదీలోపు సర్వే పూర్తిచేసి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈ జగన్నాథం, తెలుగు యువత అధ్యక్షుడు సయ్యద్ సందానీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

వింజమూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్ర జ్యోతి): నియోజకవర్గంలోని 8 మండ లాలకు సంబంధించిన 16 మంది లబ్ధిదారులకు సుమారు రూ.17,17, 764 సీఎం సహాయనిధి చెక్కులను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం వింజమూరులోని టీడీ పీ ప్రధాన పార్టీ కార్యాలయంలో బాధితులకు, ఆయా మండలాలకు చెందిన నాయకులతో కలిసి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా వర్తించని జబ్బులకు సంబంధించిన వైద్య ఖర్చులను సీఎం సహాయనిధి ద్వారా అందించడం జరుగుతుందన్నారు. బాధితులు ఎవరైనా నేరుగా కార్యాలయానికి వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లుయాదవ్, మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు, దొరస్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చుండి గ్రామంలో సర్వే నెంబరు 78-1లోని మహాలక్ష్మీ ఆలయం స్థలం 3ఎకరాల 20సెంట్లను కొందరు ఆక్రమించారని ఉప సర్పంచి కామినేని వీరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్థలాన్ని రక్షించాలని ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్, తహసీల్దార్, ఎస్‌ఐలకు వినతిపత్రం అందజేశామని ఆయన పేర్కొన్నారు.

జ్ఞానజ్యోతి శిక్షణ ప్రారంభం

కావలిటౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): 3-8ఏళ్ల మధ్య పిల్లలకు పునాది అభ్యసనంపై మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం చేపట్టారు. స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఐసీడీఎస్ సీడీపీవో సౌజన్య పర్యవేక్షణలో 6రోజులు జరిగే శిక్షణలో ఎంఈవో గోవిందయ్య పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. సరైన శిక్షణ పొంది పిల్లలకు సరైన తర్ఫీదు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్లుగా బూచి మధుసూదన్‌రావు, బీ.వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అల్లూరులో జ్ఞానజ్యోతి శిక్షణపై అవగాహన

- అల్లూరు : జ్ఞానజ్యోతి 120రోజుల శిక్షణపై అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాధికారులు రవీంద్రనాథ్, సునీతలు పాల్గొని సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిక్షణ అనంతరం 114 రోజులు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పొందాక సర్టిఫికెట్లు మంజూరు చేస్తారని తెలి పారు. ప్రీస్కూల్ బాలలకు విద్యనందించే పద్ధతులు అవలంబిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసులు, మల్లికార్జున, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సూపర్‌వైజర్ ఎ.రాజేశ్వరి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.హరిప్రసాద్, డిఆర్‌పీలు శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

సంగం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మర్రిపాడు, వంగల్లులో రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం మరో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఇప్పటికే సంగం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈసందర్భంగా ఏవో శ్రీహరి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సెక్రటరీ దస్తగిరి, గ్రామ నాయకులు పగడాల రఘురామయ్య, హరిరెడ్డి, జనార్థన్‌రెడ్డి, రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన

ఉదయగిరి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని బిజ్జంపల్లి ఉన్నత, జీ.చెరువుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో జాతీయ క్షయవ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు క్షయవ్యాధిపై గండిపాళెం పీహెచ్‌సీ ఆరోగ్య బోధకుడు కె వెంకటసుబ్బయ్య అవగాహన కల్పించారు. క్షయవ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యశాలలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్షయవ్యాధి నియంత్రణ పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- దుత్తలూరు: మండలంలోని రాచవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి హరీష్ క్షయవ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఓంకారయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు ఖాజామొహిద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

[illegible]

ఆస్తి వివరములు

[illegible]

స్థలం: కందుకూరు
తేది. 18-02-2025

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Sri Ram Finance Ltd., Kandukur Branch, SPSR Nellore District issue the following notice to the General public.

My client intends to grant loan to the applicant Smt Challa Kollinga Prasadu, S/o. Venkata Subbaiah, R/o. Muppavaram Village, Kondepi Mandal, Prakasam District, Andhra Pradesh submitted the following documents to create the same as security to Trade Finance. On careful scrutining the documents I have submitted my legal opinion as follows for the property as security by off the Regd. Mortgage, As such if anyone has any claims, charges, mortgages, sale agreements, court attachments or court disputes etc., shall be informed to the address within 7 days from the date of this notice. Otherwise later objections will not bind my client in this regard.

PROPERTY-1

SCHEDULE

Prakasam District, Ongole Sub Division, Ongole Mandal, Pelluru grama panchayathi, Pelluru grama survey no.165/6, 165/7,165/8 in this survey no.2-31 cents plot no 67 bounded by:- East: Plot no 77, this side 36 feet, South : Plot No. 66 this side 60 feet, West : 30 feet road, this side 36 feet, North : Plot no.68, this side 60 feet.

Within the boundaries an extent of 2160 Sq.feet or 240 Sq.yards or 30 cadiees.

PROPERTY-2

2SCHEDULE

Prakasam District, Ongole Sub Division, Ongole Mandal, Pelluru grama panchayathi, Pelluru grama survey no.254, in patta survey no.169/2c extent of 0-52 cents and 169/2a extent of 2-93 cents total extent 3-45 plot no 18 bounded by:- East: 30 feet width bajar, this side 24 feet, South : Plot No. 17, this side 60 feet, West : Other side, this side 24 feet, North : Plot no.19, this side 60 feet.

Within the boundaries an extent of 1400 Sq.feet or 160 Sq.yards or 20 cadiees.

Place : Kandukur
Date : 18-02-2025

sd/- Mallikarjuna Rao
Legal Advisor, Sri Ram Finance Ltd, Kandukur Branch, Nellore District

ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి డి.రఘునాథరెడ్డి తెలిపారు. మండలంలోని లేబూరు బిట్-1లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. వ్యవసాయ శాఖ సిబ్బందితో రైతు రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 అంకెల యూనిక్ నెంబరు పొందాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో రైతు ఐడెంటీ కార్డు కూడా వస్తుందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో నమోదైన రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, పంట బీమా, పంట నష్టపరిహా రం, సబ్సిడీ విత్తనాలు వంటి పథకాలు అం దుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వీఏఏ సుమ, పాల్గొన్నారు.

మార్చి నాటికి రీసర్వే పూర్తికావాలి



పిడూరు సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దారు సుబ్బయ్య

మనుబోలు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మార్చి నెలాఖరుకల్లా పిడూరులో రీసర్వే పూర్తి చేయాలని తహసీల్దారు సీహెచ్. సుబ్బయ్య సూచించారు. మంగళవారం ఆయన పిడూరు సచివాలయంను సందర్శించి రీసర్వే వివరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వెయ్యి ఎకరాలకు మాత్రమే రీసర్వే పూర్తి అయిందన్నారు. ఇంకా మూడువేల ఎకరాలు చేయాల్సి ఉందన్నారు. సిబ్బంది వేగంగా రీసర్వే తప్పులు లేకుండా పక్కాగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డీటీ మంజుల, సర్వేయర్ శ్రీనువాసులు, వీఆర్వో శ్రీనువాసులు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఆజాద్ సెంటర్‌లో కర్ఫ్యూ?

● స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుతో వివాదం ● మూడు రోజులుగా దుకాణాల మూత
● అన్నివైపులా రోడ్లకు బారికేడ్లు ● 50 మందితో పోలీసు బందోబస్తు



వివేకానంద విగ్రహం ఏర్పాటు చేసిన ఆజాద్ సెంటర్

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ములుమూడి బస్టాండు సమీపంలోని ఆజాద్ సెంటర్ మూడు రోజులుగా కర్ఫ్యూ వాతావరణంతో పోలీసుల పహారాలో ఉంది. ఈ ప్రాంతంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుతో వివాదం రేగింది. దీంతో శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడు రోజుల నుంచి ఆజాద్ సర్కిల్ చుట్టుపక్కల వంద మీటర్ల వరకు దుకాణాలను పోలీసులు మూయించారు. ములుమూడి బస్టాండు నుంచి చిన్నబజారు వైపు, అర్చన హాలు వైపు, గుంటబడి వైపు, మసీదు వైపు ఇలా ఐదు మార్గాలను మూసివేశారు. బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలతోపాటు ప్రజలు సైతం ఆ మార్గాల నుంచి రాకుండా పోలీసులు కాపలా కాస్తున్నారు. రోజుకు 50 మందికిపైగా పోలీసులు షిఫ్ట్‌ల వారీగా ఆజాద్ సెంటర్‌లో బందోబస్తు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల నుంచి దుకాణాలు తెరవనివ్వక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని చిరు వ్యాపారులు, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూడలికి అన్నివైపులా రోడ్లను మూసివేయడంతో పరిసర ప్రాంతాల వారికి తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఈ సమస్యకు పరిష్కారం ఎప్పుడా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.



ఆజాద్ సెంటర్‌కు వెళ్లే మార్గంలో బారికేడ్లు

మట్టెంపాడులో ఆక్రమిత భూములను విడిపించాలి

● సీపీఎం నాయకులు చంద్రమౌళి, తిరుపాలు



మాట్లాడుతున్న నాయకులు చంద్రమౌళి, తిరుపాలు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): నెల్లూరురూరల్ మండలం మట్టెంపాడు గ్రామంలో దొంగపట్టాలు సృష్టించి భూముల ఆక్రమణకు పాల్పడ్డ వారి నుంచి ఆ భూములకు విముక్తి కల్పించాలని సీపీఎం జిల్లా నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి, తిరుపాలు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. రాచమల్లు రమేష్ అనే వ్యక్తి మట్టెంపాడులో 20 ఎకరాలు ఆక్రమించి దొంగపట్టాలు సృష్టించి మామిడితోట సాగుచేస్తున్నాడని ఆరోపించారు. అంతేకాక రహదారినీ ఆక్రమించి గెస్ట్ హౌస్ నిర్మిస్తు న్నారని విమర్శించారు. ఆ భూమిని ఆక్ర మణదారుడి చెర నుంచి విడిపించాలన్నారు. గ్రామంలో ఉన్న ఇనాం భూములు 110 ఎకరాలను 28 నిరుపేద కుటుం బాలు సాగుచేసుకుంటున్నాయని, వారికి పట్టాలు ఇవ్వాలని అధికా రులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కలివెల పాళెం, మాదరాజుగూడూరు గ్రామాల్లో రూ.55లతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్లు, డ్రైన్లకు మంగళవారం రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయకుమార్, గున్నయ్య, వెంకటేశ్వర్లు, చిరమణ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. కాగా, కలివెలపాళెం గ్రామంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి గడప గడప కార్యక్రమం నిర్వహించారు.

నారాయణ కళాశాలలో 28 నుంచి జాతీయ సదస్సు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది

నెల్లూరు(విద్య), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 28 నుంచి మార్చి 1వతేదీ వరకు జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సదస్సుకు సంబంధించిన పోస్టర్లను కళాశాలలో మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని పలు విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి విద్యార్థులు సదస్సుకు హాజరవుతారని చెప్పారు. వీరంతా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఐవోటీ, రోబోటిక్స్, సస్టైనబుల్ టెక్నాలజీసహా ఆత్యాధునిక అంశాలపై తమ పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తారన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు, అధ్యాపకుల మధ్య సృజనాత్మక, విమర్శనాత్మక ఆలోచన, సహకారాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, అందచేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి ఆలయంలో వేలం

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో మంగళవారం 2025-2026 సంవత్సరానికి వివిధ హక్కుల కోసం వేలం పాటలు జరిగాయి. ఈ-టెండరు, సీల్డు టెండరు, బహిరంగ వేలం పాటల ద్వారా హక్కులు కేటాయించారు. గాలి గోపురం ముందువైపు పూలమాలలు విక్రయించడం, ఫ్లెక్స్ బ్యానర్లు ఏర్పాటు చేసేందుకు టెండర్లు ఖరారయ్యాయని ఆలయ ఈవో, దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి తెలిపారు. కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు విక్రయించుకొనే హక్కు, కల్యాణ మండపంలో శుభకార్యాలు నిర్వహించుకునే హక్కులకు సరియైన పాటదారులు రానందున వాయిదా వేశామని చెప్పారు. వేలం పాటను ఈనెల 25వతేదీ మరోసారి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూడిపర్తి గ్రూపు టెంపుల్స్ ఈవో శ్రీధర్ నాయుడు, అర్చకులు రవిశర్మ, రఘురామమూర్తి పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులివ్వండి

నెల్లూరు(సిటీ), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఖాళీ స్థలాల ను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయన మంగళవారం 26వ డివిజన్‌లోని చంద్రమౌళినగర్, వేదాయపాళెం, త్యాగరాజనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. కాగా, కార్పొరేషన్ కార్యాలయం లో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న డీసీ చెన్నుడు పన్ను బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని యంత్రాంగానికి సూచించారు. నగర పాలక సంస్థలో డ్రైవర్‌గా పనిచేస్తూ మరణించిన సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఆదుకోవాలని కమిషనర్‌కు జనసేన పార్టీ నేత నూనె మల్లికార్జున్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. డ్రైవర్ భార్యకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

వైద్య సిబ్బందికి అభినందన

నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కోవూరు నియోజకవర్గంలోని జొన్నవాడ, రామతీర్థం పీహెచ్‌సీలకు జాతీయ స్థాయి లో నేషనల్ క్వాలిటీ అష్యురెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికేషన్ సాధించిన డాక్టర్లు, వైద్య సిబ్బందిని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. నెల్లూరులోని ఆమె నివాసంలో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. జొన్నవాడ, రామతీర్థం పీహెచ్‌సీలకు వరుసగా రెండేళ్లు గుర్తింపు రావడం గర్వంగా ఉందన్నారు. సీఎస్ఆర్ నిధులతో ఇందుకూరుపేట 20 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించారు. బుచ్చి సీహెచ్‌సీలో రూ.10లక్షలు ఎంపీ నిధులు వెచ్చించి మార్చురీ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేంద్రరెడ్డి, అహ్మద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

● యూబీఐ జీఎం భాస్కర్‌రావు

నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లక్ష్యమని ఆ బ్యాంక్ జనరల్ మేనేజర్ సీవీఎస్ భాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం నగరంలోని పడారుపల్లి ఫ్లై ఓవర్ పక్కన యూబీఐ నూతన శాఖను ఆయన ప్రారంభించారు. ఎంఎస్‌ఎంఈ రంగాన్ని ప్రోత్సహించేందు కు రుణాలు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూబీఐ రీజనల్ హెడ్ రాజశేఖర్, బ్రాంచ్ మేనేజర్ శైలజ, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు నేటి నుంచి ఇంటర్వ్యూలు

బుచ్చిరెడ్డిపాళెం, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): బీసీ, ఈబీసీ, కాపు, కమ్మ, వైశ్య, బ్రాహ్మణ, కార్పొరేషన్‌ల ద్వారా రాయితీ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బుధ, గురువారాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు పరిశీలించనున్నట్లు ఎంపీ డీవో శ్రీహరి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఒరిజినల్ కుల, ఆధార్ తదితర సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

స్వర్ణగరుడ వాహనంపై పెంచలోరి దర్శనం



ప్రత్యేక అలంకారంలో స్వామివారు

రాపూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పెంచలకోనలో స్వామివారి జన్మనక్షత్రం అయిన స్వాతి నక్షత్రం పురస్కరించుకుని మంగళవారం తెల్లవారుజామున పెంచలనృసింహుడు స్వర్ణగరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారికి అభిషేకాలు నిర్వహించి కల్యాణ మండపంలో కొలువుదీర్చారు. శాంతి హోమం నిర్వహించారు. అనంతరం స్వర్ణగరుడ వాహనంపై కొలువుదీర్చి ఆస్థాన సేవ చేశారు. భక్తులకు ఉచిత ప్రసాదాలు, అన్నప్రసా దం అందించినట్లు ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

'మెడికవర్'లో మోకాలి మార్పిడి పరీక్షలు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : వయసు పైబడి వారికి మోకాలి మార్పిడికి అవసరమైన పరీక్షలు మెడికవర్ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్నట్లు ఆ ఆసుపత్రి హెడ్ డాక్టర్ ధీరజ్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు మోకాలి మార్పిడికి సంబంధించిన అన్ని రకాల స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహిస్తా రని తెలిపారు. మోకాలి మార్పిడి అవసరమైన వారికి అధునాతన పద్ధతిలో శస్త్రచికిత్సలు చేస్తామని పేర్కొన్నారు.

డీకేడబ్ల్యూ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సు

నెల్లూరు(విద్య), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని డీకేడబ్ల్యూ మహిళా డిగ్రీ కళాశాలలో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ డొమెస్టిక్ నాన్ వాయిస్ అనే సర్టిఫికెట్ కోర్సును ప్రారంభి స్తున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ ఏవీ రమణరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి, ఆపై చదివిన 18 నుంచి 35 ఏళ్లలోపు మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇచ్చి, ఉద్యోగం కల్పిస్తారన్నారు. ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా అందించే ఈ కోర్సుపై ఆసక్తి కలిగిన వారు రేజుల్లోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 30 సీట్లు మాత్రమే ఉండే ఈ కోర్సుకు తొలుత దరఖాస్తు చేసుకున్న వారికే అవకాశం ఉంటుందని తెలిపారు.

బుచ్చి కమిషనర్‌గా బాలకృష్ణ

నెల్లూరు(సిటీ), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): బుచ్చి నగర పంచాయతీ కమిషనర్‌గా డబ్బుగుంట బాలకృష్ణను నియమిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. నెల్లూరు కార్పొరేషన్‌లో టీపీఆర్వోగా పనిచేస్తున్న బాలకృష్ణను బుచ్చికి పంపి, అక్కడ కమిషనర్‌గా ఉన్న ఎల్ చంద్రశేఖర్‌రెడ్డిని రాష్ట్ర పురపాలక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

నిమ్మలో యాజమాన్యంపై అవగాహన సదస్సు



నిమ్మ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): నిమ్మ పంటలో యాజమాన్య పద్ధతులపై మంగళవారం నెల్లూరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు జరిగింది. తిరుపతి చీనీ, నిమ్మ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీ మధుమతి పాల్గొని నిమ్మ పూత దశలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. సూక్ష్మ సేద్య పథకం పీడీ బీ శ్రీనివాసరావు నిమ్మలో డ్రిప్ ఇరిగేషన్ వాడకంపై అవగాహన కల్పించారు. పెరియవరం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డీ శ్రీనివాసరెడ్డి నిమ్మలో వచ్చే చీడపీడలు, వాటి నివారణ చర్యలను వివరించారు. అనంతరాజుపేట ఉద్యాన కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం శివప్రసాద్ నిమ్మలో కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎంవీ సుబ్బారెడ్డి, నెల్లూరు మార్కెటింగ్ ఏడీ అనిత కుమారి, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల భాషోత్సవం

పొదలకూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష అభియాన్ సంయుక్తంగా నిర్వహించిన భాషా ఉత్సవాల్లో భాగంగా ఆంగ్లభాష ఉత్సవాలను స్థానిక డీఎస్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సనత్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఉత్సవాల ద్వారా విద్యార్థులు భాషా నైపుణ్యం పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఏపీ సుధాకర్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ అనేవి నేడు పోటీ ప్రపంచంలో చాలా ముఖ్యమని తెలిపారు. పాఠశాల ఆంగ్ల భాష సహాయకులు రాజకుమార్, బాలకృష్ణ ఏర్పాటు చేసిన ప్రదర్శన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆకట్టుకుంది. విద్యార్థులతో డిబేట్ నిర్వహించారు.

మూలస్థానేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

● నెల్లూరు ఆర్డీవో అనూష

నెల్లూరు (సాంస్కృతికం) ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని మూలస్థానేశ్వర స్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నెల్లూరు ఆర్డీవో ఎస్ఎస్ అనూష సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ఆలయ ఆవరణలో బ్రహ్మోత్సవాల నిర్వహణ కు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 21 నుంచి మార్చి 5 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. 26వ తేదీ మహా శివరాత్రి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు అసౌకర్యం లేకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర డీఎస్పీ సింధుప్రియ, దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, కార్పొరేషన్ డీసీ చెన్నుడు, ఆలయ ఈవో శ్రీనివాసులురెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు ప్రాధాన్యంపై హర్షం

నెల్లూరు(విద్య), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు ప్రాక్టికల్ పరీక్షల్లో ప్రాధాన్యం కల్పించి విధుల్లో నియమించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. ఈ మేరకు నగరంలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో మంగళవారం ఆర్ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ప్రధాన పరీక్ష లకూ తమకు ప్రాధాన్యత కల్పిస్తే విజయవంతం చేయడంలో కీలకంగా పనిచేస్తామంటూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సునీల్‌శర్మ, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కిరణ్‌రెడ్డి, నిర్వాహక కార్యదర్శి గౌతమ్, సభ్యుడు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్లు



నైవేద్యం బుట్టలతో ఆలయానికి వస్తున్న భక్తులు

పొదలకూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ పరిధిలోని చిట్టేపల్లి గ్రామస్థులు మంగళవారం గ్రామదేవత పోలేరమ్మకు పొంగళ్లు నిర్వహించారు. మహిళలు ప్రత్యేక బుట్టలతో చిట్టేపల్లి నుంచి మేళ తాళాలు, మంగళవాయి ద్యాల నడుమ గ్రామస్థులు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుని సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కోవూరు బక్కయ్యనాయుడు, గొర్ల సుధాకర్‌నాయుడు, కామినేని మల్లికార్జున్ నాయుడు, బెల్లంకొండ మస్తాన య్యలు మాట్లాడుతూ సంక్రాంతి తర్వాత వచ్చే ఐదో మంగళవారం రోజున ప్రతి పొంగళ్లు పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు టీ మస్తాన్‌బాబు,బీ మల్లికార్జున్‌నాయుడు, బెల్లంకొండ మస్తానయ్య, చిరంజీవినాయుడు, గొర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల విలీనం ఆపాలి

నెల్లూరు రూరల్, (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను మరో ప్రాంతంలోని పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియను ఆపాలంటూ పెద్దచెరుకూరు ఎస్టీ కాలనీ వాసులు మంగళవారం ఆందోళన చేపట్టారు.

వివాదాస్పద భూమి సర్వే

విడవలూరు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ముదివర్తి పెన్నాతీరంలో వివాదాస్పదంగా ఉన్న భూమిని వీఆర్వో వెంకటేశ్వర్లు మంగళవారం సర్వే చేశారు. సర్వే నివేదికను తహసీల్దార్‌కు సమర్పించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తన పొలం ఆక్రమణకు గురైందని బొడ్డు కామేశ్వరమ్మ అనే మహిళ ఇటీవల ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆమె ఆదేశాల మేరకు ఈ సర్వే నిర్వహించారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

రాపూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని 16 గ్రామ సచివాలయ కేంద్రాల్లో బుధవారం నుంచి మార్చి 4వ తేదీ వరకు ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అధికారిణి భవానీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు సంవత్సరాల పిల్లలకు నూతన కార్డులు మంజూరు, మార్పులు, చేర్పులు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు, ప్రస్తుత చందాదారులకు పత్రిక పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

నెల్లూరు ఏసీఎం - 9985411424

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-1 [illegible]

SCHEDULE

[illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-2 బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం యావన్మందికి తెలుపునది Sri Musali Nagaraju S/o. Ragaiah, Varakavipudi Village, T.P.Gudur Mandal, SPSR Nellore District [illegible]

SCHEDULE

S.P.S.R. Nellore District, Nellore Registration District, Nellore Sub District, Nellore City and Municipal Corporation, Nellore Bit-II area, Patta No.177, Sy.No.1224 an extent of Ac. 3.45 cents and in it Western side an extent of Ac. 0.75 cents of land converted into house plots duly approved by the DTP, Hyderabad in L.P.No.75/91, present Ward No.16/3, Haranadhapuram, Near D.No.1290, Plot bearing No.41 an extent of 30 ankanams 40 sq.ft., or 244.44 sq.yards and in it RCC building, bounded on: East: Site in Plot No.31 to some extent and Plot No.40 to some extent, West: Site in Plot No.32, North: Layout road, South: Plot No.42 of Nellore Prasudha. Within these an extent of 30 ankanams 40 sq.ft. or 244.44 sq.yards and in it constructed RCC building along with all fixtures and appurtenant therein with all easementary rights.

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-3 [illegible]

SCHEDULE

[illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-3 [illegible]

SCHEDULE

[illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-3 [illegible]

SCHEDULE

[illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528





ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



హిందూ సమాజం తమ దేవాలయాలను జాగ్రత్తగా చూసుకోగలదు. మన ఆలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలి. ఆంధ్రప్రదేశ్‌లోని హిందూ ఆలయాలను హిందూ సమాజానికి అప్పగించాలని కోరుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశాం. అందుకు తగిన ప్రణాళికతో కూడిన ప్రతిపాదనను అందజేశాం.

- మిలింద్ పరాండే, వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి



తమిళనాడులో అధికారంలోకి వచ్చే అవకాశాన్ని కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి కల్పిస్తే, అక్రమ హెచ్‌ఆర్ అండ్ సీఈ చట్టం రద్దు చేస్తాం. 44,121 దేవాలయాలకు విముక్తి కలిగిస్తాం.

- అన్నామలై, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు



సదస్సులో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే, టెంపుల్ కనెక్ట్, ఐటీసీఎక్స్ వ్యవస్థాపకుడు గిరేష్ వాసుదేవ్ కులకర్ణి తదితరులు



చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

హిందూ ఆలయాలకు స్వాతంత్ర్యం కావాలి!

ఐటీసీఎక్స్-2025 రెండో రోజు సదస్సులో వక్తల ఉవాచ

తిరుపతి, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాల నుంచి హిందూ ఆలయాలకు విముక్తి, సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ సమాజం నడుం కట్టాలని తిరుపతిలో జరుగుతున్న అంతర్జాతీయ ఆలయాల సదస్సు (ఐటీసీఎక్స్-2025) పిలుపునిచ్చింది. తొలిరోజు ప్రారంభ సభలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన అంశాలను రెండో రోజు మంగళవారం తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై, విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జనరల్ సెక్రటరీ జనరల్ మిలింద్ పరాండే పునరుద్ఘాటించారు. విభిన్న అంశాలకు చెందిన ప్రదర్శనా స్టాళ్లతో, దేశం నలుమూలల నుంచి వచ్చిన ఆలయాల అధికారులు, సాధువులు, ఆధ్యాత్మిక వేత్తలతో మంగళవారం సందడిగా కనిపించింది. పురాతన జ్ఞానం, ఆధునిక ఆవిష్కరణల కలయికను అన్వేషించడానికి రెండో రోజు కార్యక్రమాలు సాంకేతిక నిపుణులు, ఆలయ నిర్వాహకులు, ఆధ్యాత్మిక నాయకులను ఒకచోట చేర్చాయి.



జనసమూహ నిర్వహణ కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించడం, డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అమలు చేయడం, సంప్రదాయ పద్ధతులను పరిరక్షిస్తూ భద్రతా వ్యవస్థలను మెరుగుపరచడంపై సెషన్‌లు దృష్టి సారించాయి. విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే ఆవేశంగా చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఆలయ వ్యవస్థ ఎలా ఉండాలో వివరిస్తూ ఆయన చేసిన ప్రతిపాదన ఆలోచనాత్మకంగా సాగింది. బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. కోవిలూర్ మఠం 14వ పీఠాధిపతి నారాయణ దేశిక స్వామిగళ్, ఆలయ పునరుద్ధరణకు సమాజం గణనీయమైన కృషి చేయాల్సి ఉందంటూ, దేశ ఆర్థిక రంగంపై ఆలయాల ప్రభావం ఏమిటో వివరించారు. దాదాపు వంద దేవాలయాలతో కూడిన తమ ప్రతినిధి బృందం ఈ సమావేశంలో పాల్గొంటోందని చెప్పారు. సంప్రదాయ ఆవిష్కరణల కలయికను, సామాజిక ఆర్థిక పరివర్తన కేంద్రాలుగా దేవాలయాత పాత్రను మాజీ ఐఏఎస్ అధికారి సో సో మీనాక్షి సుందరం నొక్కి చెప్పారు.

సామాజిక సేవలో ఆలయాల పాత్ర ముఖ్యం

ప్యానెల్ చర్చలో సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ (షిర్డీ) మాజీ చైర్మన్ డాక్టర్ సురేష్ హవారే, వెలింగ్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ సలుంఖే నేటి కాలంలో ఆలయ విద్య ఆవశ్యకత గురించి చర్చించారు. ఈ సెషన్‌కు టెంపుల్ కనెక్ట్, ఐటీసీఎక్స్ వ్యవస్థాపకుడు గిరేష్ వాసుదేవ్ కులకర్ణి మోడరేటర్‌గా వ్యవహరించారు. హవారే మాట్లాడుతూ 'భక్తుల సంతృప్తి అత్యంత ముఖ్యమైనది. దేవాలయాలు వారికి అవసరమైన ఆధ్యాత్మిక అనుభవాన్ని అలాగే ఆరోగ్య సేవలు, వైద్య సహాయాలు, విద్యా సేవలను అందించాలి. భక్తులకు ఈ సేవలను దేవాలయాలు అందిస్తే, సమాజం ఎంతో అభినందిస్తుంది' అన్నారు. దేవాలయాలలో ఏఐ , వీఆర్ , ఫేస్ రికగ్నైజేషన్, ఎలక్ట్రానిక్ నిఘా, ఏకీకరణ ప్రాముఖ్యతను, దేవాలయాల దాన వ్యవస్థలో పారదర్శకతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

టెక్-ఫార్వర్డ్ సెషన్‌లో ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్లు అరుణ్ తంగిరాల, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంకు చెందిన డాక్టర్ కాళిదాస్ ఏటూరు, ఆహార ఉత్పత్తికి ఏఐని ఉపయోగించడం, పురాతన గ్రంథాలను సంరక్షించడం, క్రౌడ్‌సోర్సింగ్ నైపుణ్యం గురించి మాట్లాడి అందరి దృష్టిని ఆకర్షించారు. మైసూరు చాముండేశ్వరి శక్తిపీఠానికి చెందిన ఆర్ విద్యుల్లత ఎంతో ఉత్సాహంతో ప్రేక్షకులకు చాముండేశ్వరి ఆలయ చరిత్ర, పనితీరు, మైసూరు నవరాత్రి ప్రాముఖ్యత గురించి వివరించారు.

సదస్సులో నేడు

ఐటీసీఎక్స్ 3వ రోజున సదస్సులు ఆలయ నిర్మాణం, సంరక్షణ, ఆలయ నిర్వహణలో స్థిరమైన పద్ధతులు, సమాజ అభివృద్ధిలో దేవాలయాల పాత్రపై జరుగుతాయి. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు. ముగింపు కార్యక్రమంలో ఆలయ ఆధునికీకరణ, సంరక్షణ కోసం ప్రధాన కార్యక్రమాల ప్రకటనలు ఉంటాయి.



తమ చేతి ముద్రలు వేసి, తమ ఊర్లలోని దేవాలయాల పేర్లు రాసిన డెలిగేట్లు

పద్మావతి మహిళా వర్సిటీ వీసీగా ఉమ

● నేడు బాధ్యతల స్వీకరణ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ నూతన వీసీగా ఆచార్య వెన్నం ఉమ నియమితులయ్యారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్ల పాటు ఆమె వీసీ పదవిలో కొనసాగనున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. వీసీగా నియమితులైన ఉమకు మహిళా వర్సిటీ ఆరంభ కాలం నుంచీ నాలుగు దశాబ్దాలకుపైగా అనుబంధం ఉంది. ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషియల్ సైన్సెస్‌లో 1983లో ఎంఏ పూర్తి చేశారు. 1989-1992 మధ్య ఇంగ్లాండ్ కామన్‌వెల్త్ అకడమిక్ స్టాఫ్ స్కాలర్‌షిప్‌పై యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ అంగీలియాలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 1983 నుంచి మహిళా వర్సిటీలో అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు.



2007-09 మధ్య సోషియల్ సైన్స్, లా, మేనేజ్‌మెంట్ స్కూల్ డీన్‌గా.. 2007-10లో సోషియల్ వర్క్ విభాగాధిపతిగా.. 2011-13 లో హాస్టల్స్ వార్డెన్‌గా.. 2013-14లో డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ (డీవోఏ) డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2015 నుంచీ యూజీసీ నాక్ పీర్ టీం సభ్యురాలిగా కొనసాగుతున్నారు. 2016-2020 మధ్య రెక్టార్‌గా పని చేశారు. ఇన్‌చార్జి వీసీగానూ పనిచేశారు. 2014లో రాష్ట్ర ప్రభుత్వం నుంచీ ఉత్తమ అధ్యాపక అవార్డు, 2022లో ఎన్టీఆర్ సెంటెనరీ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ పురస్కారాన్ని పొందారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు అప్పగించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు. అటు ప్రభుత్వం, ఇటు యూనివర్సిటీలోని ఉద్యోగులు, విద్యార్థుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తాను.

- ఆచార్య ఉమ, వీసీ, పద్మావతి మహిళా వర్సిటీ



నేడు తిరుపతికి మంత్రి లోకేశ్

తిరుపతి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం తిరుపతి రానున్నారు. ఉదయం 9 గంటలకల్లా తిరుపతి టీడీపీ కార్యాలయం చేరుకుని మధ్యాహ్నం దాకా పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. కొంతకాలంగా పార్టీకి సరైన నాయకత్వం లేకపోవడం, నేతల నడుమ సమన్వయం, సహకారం లోపించడం వంటి కారణాలతో జిల్లా కేంద్రంలో పార్టీ పరిస్థితి దారీ తెన్నూ తెలియని స్థితికి చేరుకుంది. 2019 ఎన్నికల నుంచి ఇటీవల డిప్యూటీ మేయర్ ఎన్నిక వరకూ అనేక సందర్భాల్లో నాయకత్వ లోపం, పార్టీలో బలహీనతలు తేటతెల్లమయ్యాయి. దీనిపై పార్టీలో వివిధ స్థాయిల నుంచీ అధిష్ఠానానికి సమాచారం, ఫిర్యాదులు, వినతులు అందుతున్న క్రమంలో పార్టీ పరిస్థితిని లోతుగా సమీక్షించాలని లోకేశ్ నిర్ణయించినట్టు సమాచారం. అందులో భాగంగానే నేతలు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 2 తర్వాత పద్మావతీ మహిళా వర్సిటీలో ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తారు. అక్కడి ఆడిటోరియంలో గంట పాటు విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఐటీసీఎక్స్ సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. సాయంత్ర 6.30 గంటలకు తిరుగు ప్రయాణమవుతారు.

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI
CMA No.676/2024

BETWEEN:
A.Venkata Subbaiah S/o. A.Venkata Subbaiah.
..... **Appellant/petitioner**
AND
1. **Vivid Hotels and Resorts (Pvt.) Limited,** Rep. by its Managing Director and Another. ...**Respondents/defendants**
To
Kanchana Roopa Viswanath, S/o. Kanchana Subbanna, Residing at Flat No.304, B-Block, Swetha Residency, bearing D.No.18-1-137, Railway Colony Exten-sion, Tirupati Post & Town, Tirupati District.

Please take notice that the above CMA.No.676/2024 is filed before the hon'ble High court of Andhra Pradesh against the orders passed in E.A.No. 140/2024 in E.A.No.383/2022 in E.P.No. 26/2017 in O.S.No.215/2011, Dt.16.10.2024 and the matter is posted to 26.02.2025 for your appearance. On that day you may appear before the Hon'ble High Court i.e., on 26.02.2025 at 10.30 A.M either in person or through an advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
OMR LAW FIRM, ADVOCATES
FLAT NO.201, BATTU PLAZA
BESIDE SBI KRISHNA LANKA BRANCH,
VIJAYAWADA - 520013

sf | సుందరం హోమ్

నమోదిత కార్యాలయం : నం.21, పటుల్లాస్‌రోడ్, చెన్నై - 600002
కార్పొరేట్ కార్యాలయము : సుందరం టవర్స్, నం.46, వైట్స్ రోడ్, చెన్నై - 600014, ఫోన్: 044-2851 5267
శాఖ కార్యాలయం: డి.నం.18-8-43/ఇ1/ఎ, 2వ అంతస్తు, కిరణ్ ఆర్కేడ్, మధురానగర్, తిరుమల బై పాస్ రోడ్డు, తిరుపతి - 517501. ఫోన్ : 0877-223 7378

అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్షన్ 13(2)తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారి సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తంను తిరిగి చెల్లించవల్సిందిగా ఋణగ్రహీత మరియు సహ ఋణగ్రహీతలను కోరుతూ తేదీ **31.05.2024** గల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

సదరు చట్టబద్ధకాలంలోగా మొత్తమును తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8కి అనుగుణంగా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగిస్తూ దిగువ ఇందులో వివరించిన ఆస్తిని దిగువ అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 & 9 క్రింద **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే"** మరియు ఎటువంటి అవలంబన లేని ప్రాతిపదికన **29.03.2025న 16.00 గం.వరకు** ప్రజల నుండి సీల్డు బిడ్లు కోరడం ద్వారా దిగువ పట్టికలో మరియు పూర్తిగా వివరించిన ఆస్తిని విక్రయించుటకు నిర్ణయించడమైనదని ప్రజలకు సమాచారం ఇవ్వడమైనది. వేలం అమ్మకంలో పాల్గొనగోరు వారు **29.03.2025న 16.00 గం.వరకు** లేదా ఆలోగా దిగువ సంతకందారుకు **A/c శ్రీ మల్లికార్జున కె** ఆస్తుల విక్రయం కొరకు ఆఫర్ చేయబడిన విధంగా అస్సెట్స్ విక్రయ ఖాతా కొరకు సీల్డు కవర్‌లో అధీకృత అధికారి, సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, నం.23, 2వ అంతస్తు, కాథెడ్రల్ గార్డెన్ రోడ్, నుంగంబక్కామ్, చెన్నై-600 034 చిరునామాకు కెవైసి డాక్యుమెంట్లతో సీల్డు కవర్‌లో RPAD/ స్వయంగా మాత్రమే వారి బిడ్లను పంపవలెను. ఋణ ఖాతా నం.**TPT20170040** **శ్రీ మల్లికార్జున కె** కొరకు బయానా రిమార్కులతో ఖాతా పేరు సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అకౌంట్ నెం: **TPT20170040**, బ్యాంక్ పేరు : HDFC బ్యాంక్ లిమిటెడ్, ఐటీసి సెంటర్ - అన్నాసలై, చెన్నై-600002, ఖాతా - కరెంట్ ఖాతా. IFSC CODE - HDFC0000004 కు RTGS చెల్లింపు యొక్క వివరాలతో లేదా మొత్తం బయానా కొరకు సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున DD ద్వారా బిడ్లు స్వీకరించబడతాయి. **29.03.2025న 16.00 గం.వరకు** తరువాత స్వీకరించబడిన టెండర్లు తిరస్కరించబడును. మరియు **29.03.2025న 16.00 గం.వరకు** RPAD/ స్వయంగా స్వీకరించబడిన సీల్డు బిడ్లు దిగువ తెలిపిన ప్రదేశం వద్ద **29.03.2025న 16.30 గం.వరకు** తెరువబడును. గెలుపొందిన బిడ్డరు సమాచారం స్వీకరించిన తేదీ నుండి 15 రోజులలోగా మిగిలిన మొత్తాన్ని చెల్లించవలెను. పైన తెలిపిన విధంగా మిగిలిన మొత్తం చెల్లించిన తరువాత మాత్రమే అమ్మకం పూర్తి చేయబడును.

ఋణగ్రహీత & సహఋణగ్రహీత పేరు మరియు చిరునామా	సెక్యూర్డ్ ఋణం (రూ.)	ఆస్తికి నిర్ణయించిన రిజర్వు ధర	టైటిల్ పరిశీలన ప్రదేశం
శ్రీ మల్లికార్జున్ కె (ఋణగ్రహీత) డి.నం.12/92 మొదటి అంతస్తు, మెయిన్ బజార్, తాడిపత్రి, అనంతపూర్-515411. మరియు ఫ్లాట్ నం.302, శ్రీ చక్ర అపార్ట్‌మెంట్స్, తిరుచానూరు రోడ్, నారాయణపురం, తిరుపతి-517503. **శ్రీ మల్లికార్జున్ కె (యజమాని)**, సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, నం.15/1836, 2వ అంతస్తు, రాతిరెడ్డి కాంప్లెక్స్, సిబి రోడ్, తాడిపత్రి, అనంతపూర్-515411. **శ్రీ మల్లికార్జున్ కె (ఆస్తి)**, శ్రీ అక్షయ గ్రీన్ గార్డెన్స్ లేఅవుట్, పత్తిపుత్తూర్ గ్రామం, అప్పాలయ గుంట పంచాయతీ, ఎస్.నం.170/6ఎ, ప్లాట్ నం.116, 117, వడమాలపేట మండలం, తిరుపతి-517503. **శ్రీమతి సింధూర ఎస్ (సహ-ఋణగ్రహీత)**, ఫ్లాట్ నం.302, శ్రీ చక్ర అపార్ట్‌మెంట్స్, నారాయణపురం, తిరుపతి-517503. **శ్రీమతి సింధూర ఎస్ (యజమాని)**, శ్రీకాళహస్తి హైవే, కృష్ణపురం, తిరుపతి-515411. **శ్రీ సుకుమార్ కిన్నెర (సహ-ఋణగ్రహీత)**, ఫ్లాట్ నం.302, శ్రీ చక్ర అపార్ట్‌మెంట్స్, నారాయణపురం, తిరుపతి-517503. **శ్రీ సుకుమార్ కిన్నెర (యజమాని)**, సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, కార్ బ్రాంచ్ నం.40-1-126, మొదటి అంతస్తు, వసంత ప్లాజా, విజయవాడ-520010. **శ్రీ సుజిత్ కుమార్ కిన్నెర (సహ-ఋణగ్రహీత)**, ఫ్లాట్ నం.302, శ్రీ చక్ర అపార్ట్‌మెంట్స్, నారాయణపురం, తిరుపతి-517503. **శ్రీమతి మోహన తెలాలి (సహ-ఋణగ్రహీత)**, ఫ్లాట్ నం.302, శ్రీ చక్ర అపార్ట్‌మెంట్స్, పద్మావతి కల్యాణమండపం దగ్గర, తిరుచానూరు రోడ్, నారాయణపురం, తిరుపతి, చిత్తూరు -517501. **శ్రీమతి మోహన తెలాలి (సహ-ఋణగ్రహీత)**, డి.నం.2/115, నెహ్రూ నగర్, చెమన్ చెర్రీ, శోలింగనల్లూర్, చెన్నై-600119. **శ్రీమతి మోహన తెలాలి (యజమాని)**, ఇన్నెరసోల్ రాండ్ టెక్నాలజీస్ & సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, అసెండాస్ ఇంటర్నేషనల్ టెక్నాలజీ పార్క్, క్రెస్ట్ బిల్డింగ్, ఫేజ్-2, 13వ అంతస్తు, యూనిట్ నం.1, తారామణి హైరోడ్, చెన్నై-600113.	19.02.2025 నాటికి కలుపుకొని రూ.70,40,126/- (రూపాయలు డెబ్బై లక్షల నలభై వేల ఒక వంద ఇరవై ఆరు మాత్రమే) అప్పటి వరకు ఉన్నటువంటి ఇతర చార్జీలు, వ్యయాలు మరియు తదుపరి వడ్డీతో.	రూ.80,11,000/- (రూపాయలు ఎనభై లక్షల పదకొండు వేలు మాత్రమే) **బయానా** బిడ్ మొత్తంలో 25%	సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్., డి.నం.18-8-43/ఇ1/ఏ, 2వ అంతస్తు, కిరణ్ ఆర్కేడ్, మధురానగర్, తిరుమల బై పాస్ రోడ్డు, తిరుపతి - 517501. **బిడ్ తెరుచు ప్రదేశం** సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్., నం.23, 2వ అంతస్తు, కెథడ్రల్ గార్డెన్ రోడ్, నుంగంబాక్కం, చెన్నై-600 034 **బిడ్ తెరుచు తేదీ & సమయం** 29.03.2025న 16.30 గం.లకు

స్థిరాస్తి వివరణ : చిత్తూర్తు జిల్లా, శ్రీబాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, తిరుపతి రూరల్ సబ్ జిల్లా, వడమాలపేట మండలం, నం.19, పత్తిపుత్తూరు గ్రూప్ మరియు గ్రామం లెక్కదాఖల, ఆర్.వో.ఆర్ (1) బి సబ్ డివిజన్, ప్రస్తుత సర్వే నంబర్లు 169/1ఎ, 1బి, 2, 3ఎ, 3బి, 169/1ఎ1, 170/9ఎ, 9బి, 170/2, 3, 6ఎ, 6బి, 6సి, 6డి, 6ఇ, 8,10, 10ఎ లో ఎ.6 43 సెంట్ల భూమి, శ్రీ అక్షయ గ్రీన్ గార్డెన్స్ పేరున కలది, ఫ్లాట్ నం.117, విస్తీర్ణం 173.59 చదరపు గజాలు, లేఅవుట్ ప్లాట్లు సర్వేయింగ్ నం.170/6ఎ, మొత్తం విస్తీర్ణం ఎ.0-41 సెంట్ల భూమి. **సరిహద్దులు:** తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్, పశ్చిమం: ఇతర ప్రజల భూమి, ఉత్తరం: ఫ్లాట్ నం.118, దక్షిణం: ఫ్లాట్ నం.116, టైటిల్ డీడ్ నం.3682/2016, ఎస్ఆర్‌వో తిరుపతి రూరల్‌లో మరింత పూర్తిగా మరియు స్పష్టంగా వివరించబడినది. **షెడ్యూలు** చిత్తూరు జిల్లా శ్రీబాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, తిరుపతి రూరల్ సబ్ జిల్లా, వడమాలపేట మండలం, నం.19, పత్తిపుత్తూరు గ్రూప్ మరియు గ్రామం లెక్కదాఖల, ఆర్.వో.ఆర్ (1) బి సబ్ డివిజన్, ప్రస్తుత సర్వే నంబర్లు 169/1ఎ, 1బి, 2, 3ఎ, 3బి, 169/1ఎ1, 170/9ఎ, 9బి, 170/2, 3, 6ఎ, 6బి, 6సి, 6డి, 6ఇ, 8,10, 10ఎ లో ఎ.6 43 సెంట్ల భూమి, శ్రీ అక్షయ గ్రీన్ గార్డెన్స్ పేరున కలది, ఫ్లాట్ నం.116, విస్తీర్ణం 169.56 చదరపు గజాలు, లేఅవుట్ ప్లాట్లు సర్వేయింగ్ నం.170/6ఎ, మొత్తం విస్తీర్ణం ఎ.0-41 సెంట్ల భూమి. **సరిహద్దులు:** తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్, పశ్చిమం: ఇతర ప్రజల భూమి, ఉత్తరం: ఫ్లాట్ నం.117, దక్షిణం: ఫ్లాట్ నం.115,టైటిల్ డీడ్ నం.3683/2016, ఎస్ఆర్‌వో తిరుపతి రూరల్‌లో మరింత పూర్తిగా మరియు స్పష్టంగా వివరించబడినది.

గమనిక: కాబోరు కొనుగోలుదారులు వేలంలో పాల్గొనుటకు టైటిల్‌ను పరిశీలించుకొని మరియు సంతృప్తి చెందవలసినదిగా కోరబడుచున్నారు. టైటిల్ డీడ్‌కులేదా ఆస్తి స్వభావానికి సంబంధించి ఏదేని వివాదం ఉత్పన్నం అయినచో అమ్మకం నిర్ధారణ తరువాత రీఫండ్ ఇవ్వబడదు.

సవివర ఆస్తి అమ్మకం నియమ మరియు నిబంధనలకు శ్రీ మల్లికార్జున కె లోన్ అకౌంట్ నం.TPT20170040, www.sundaramhome.in/uploads/filesTPT20170040/sale_notice/.pdf ను దర్శించండి.

సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ గిరిరాజ్ - 9553441464

తేదీ: 19.02.2025 — సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి తరఫున.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

● 164 కేంద్రాల్లో హాజరు కానున్న 28,656మంది విద్యార్థులు

● అధికారులతో కలెక్టర్ సమీక్ష

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. వచ్చేనెల 17 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలపై మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమావేశమయ్యారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం 9.30 నుంచి 12.45గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 164 కేంద్రాల్లో 28,656 మంది హాజరు కానున్నారని వివరించారు. మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు జరిగే ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి 2,838మంది విద్యార్థులకు 14 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నరసింహులు, డీఈవో కేవీఎన్ కుమార్, ఆర్ఐవో ప్రభాకర్‌రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్, డీపీవో సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు.



తిరుపతిని 'ఎర్రర్ ఫ్రీ సిటీ'గా మారుద్దాం

● 'నక్ష' సర్వే సర్వే బ్రోచర్ల విడుదలలో కలెక్టర్ పిలుపు

తిరుపతి, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): భూవివాదాలకు తెర దించేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'నక్ష (నేషనల్ జియో ఫేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) సర్వే ద్వారా తిరుపతిని ఎర్రర్ ఫ్రీ సిటీగా మారుద్దామని కలెక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. నక్ష సర్వే కింద తిరుపతి ఎంపికైన నేపథ్యంలో మంగళవారం కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. నక్ష సర్వే ద్వారా భూ రికార్డులను లోపరహితంగా తయారు చేయాలన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా భూ సమస్యలు తిరుపతి జిల్లాలో ఉన్నాయన్నారు. తాజా సర్వే విషయం యజమానికి తెలియజేసి పారదర్శకంగా చేపట్టాలన్నారు. పక్కాగా ఉండే రికార్డులు తయారు కావాలని ఎంపీ గురుమూర్తి,ఎమ్మెల్సీ సుబ్రమణ్యం ఆకాంక్షించారు. డిజిటల్ అసిస్టెంట్స్, ఎమినిటీస్ సెక్రటరీ సంబంధిత అధికారులు సర్వేను జాగ్రత్తగా చేపట్టాలని కమిషనర్ మౌర్య సూచించారు. కొత్త సర్వే ద్వారా వివాదాలకు చెక్ పెట్టాలని డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ అనిత, ఏడీసీ చరణ్‌తేజ్, సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ దేబబ్రత పాలిత్, జిల్లా భూ రికార్డుల అధికారి అరుణ్ కుమార్, డీసీపీ మహాపాత్ర, తహసీల్దారు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.




సర్వదర్శనానికి 11 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 11 గంటల సమయం పడుతోంది. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 18 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 5 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచిఉన్నారు.

ఆదివారం నాటి హుండీ ఆదాయం: రూ.3.29 కోట్లు

సోమవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 60,784

తలనీలాలు సమర్పించినవారు: 25,521



ఐటీసీఎక్స్‌లో స్టాళ్ల సందడి

తిరుపతి అర్బన్/ఎంఆర్‌పల్లె, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ హాల్‌లో రెండు రోజులుగా జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో-2025(ఐటీసీఎక్స్)లో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద మంగళవారం సందడి నెలకొంది. ఆలయాలకు, పెద్ద సంస్థలకు, జనాలకు ఉపయోగపడే ఎన్నో పరికరాలను స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. వాటిలో కొన్నింటిని పరిశీలిస్తే..





దుర్లబ్ దర్శన్

ఈ పరికరాన్ని కళ్లకు అమర్చుకుంటే మహాంకాళి, ఓంకారేశ్వర్, భీమ్‌శంకర్, కాశీవిశ్వనాథ్, జ్యోతిర్లింగం, అయోధ్య రామమందిరం వంటి ఉత్తరాదిన ఉండే ప్రముఖ ఆలయాలను ప్రత్యక్షంగా సందర్శించిన అనుభూతి కలుగుతుంది. దీనిని భోపాల్‌కు చెందిన టెక్‌ఎక్స్ ఆర్ మెలన్ సంస్థ తయారు చేసింది. దీని ధర రూ. 3వేలు.

'మహా' సంస్కృతి వాయిద్యాలు

మహారాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక విభాగం ఏర్పాటుచేసిన 'మహా' సంస్కృతి వాయిద్యాల ప్రదర్శన అలరిస్తోంది. ఉత్తరాదిలోని షిరిడి, మహాలక్ష్మి, త్రయంబకేశ్వర్, విటల్‌రుక్మిణి, సిద్ధివినాయక, బీమ్‌శంకర్, రామతక్ వంటి ప్రముఖ ఆలయాల్లో జరిగే ఉత్సవాలలో 60రకాల సంప్రదాయ, జానపద వాయిద్యాలతో ప్రదర్శనలు ఇస్తుంటారు.





కళాత్మక బల్బులు

ఢిల్లీకి చెందిన ఓరియన్ ఎలక్ట్రిక్ సంస్థ సరికొత్త డిజైన్లతో, ఆయా సంస్కృతులకు అనుగుణంగా బల్బులను తయారు చేస్తోంది. శ్రీనగర్‌లోని గంగోత్రి వంతెన, గుజరాత్‌లోని సుదర్శన్‌సేతు, హిమాచల్‌ప్రదేశ్‌లోని బాక్రానంగల్ ప్రాజెక్టుకు, అయోధ్య రామ మందిరం, పరిసరాలలో 700వీధిలైట్లు అమర్చారు. ఇతర ప్రముఖ ఆలయాల సంస్కృతి, సంప్రదాయం ఆధారంగా వీధిలైట్లు అమరిక, ఆటోమెటిక్‌గా వివిధ రంగులు ప్రదర్శించే ఆర్జీబీ లైట్ల 1,500 రకాలున్నాయి. వీటి ప్రారంభ ధర రూ.5వేల నుంచి రూ. 8లక్షల వరకున్నాయి.






ఆకట్టుకునే ట్రైబల్ ఆర్ట్స్

ఆ స్టాల్‌లో అడుగు పెట్టగానే, అనేక దేవాలయాలకు సంబంధించిన కళలు, దేవుళ్ల ప్రతిమలు, ప్రాచీన విగ్రహాలు, సంప్రదాయ బొమ్మలు ఆకట్టుకుంటాయి. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్‌కు చెందిన ట్రైబల్ ఆర్ట్స్ ఇవి. ఉత్తరాది చేనేత వస్త్రాలనూ ప్రదర్శనలో ఉంచారు.



గాల్లో ఎగిరే మానవరహిత యంత్రం

ముంబైకి చెందిన ఏరోస్పేస్ టెక్నాలజీ సంస్థలో తయారైన గాల్లో ఎగిరే మానవరహిత యంత్రాలతో అనేక ఉపయోగాలున్నాయి. అత్యవసర పరిస్థితులు, వరద ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, నీరు, మందులు అందించవచ్చు. భద్రతా చర్యలకూ ఉపయోగపడుతుంది. ఎత్తయిన ప్రాంతాలు, గాలిగోపురాల శుభ్రతకు వినియోగించుకోవచ్చు. వీటి ప్రారంభ ధర రూ.పాతికవేలు నుంచి రూ.3కోట్ల వరకు ఉంది.



గోపురాలకు బంగారుపూత

చెన్నైకి చెందిన మంత్రగోల్డ్‌కోటింగ్ సంస్థ గోల్డ్ ఎలక్ట్రోప్లేటింగ్ టెక్నాలజీ ద్వారా ఆలయాల గోపురాలకు, ధ్వజస్తంభాలకు, విమానాప్రాకారాలకు బంగారుపూత వేస్తోంది. దాదాపు పాతికేళ్ల వరకు పసిడివర్ణం తన స్వభావాన్ని కోల్పోదని నిర్వాహకులు చెప్పారు. ఇప్పటి వరకు విజయవాడ కనక మహాలక్ష్మి, యాదిగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాలకు తమ సేవలను అందించారు. ఇళ్లలో పూజించే చిన్న చిన్న విగ్రహాలనూ తయారుచేస్తారు.



స్మార్ట్ లాకర్

ఆలయాల్లో భక్తుల లగేజీలను భద్రపరుచుకోవడానికి స్మార్టు లాకర్ చక్కగా ఉపయోగపడుతోంది. భక్తులు, ప్రయాణికులు, ఉద్యోగులు స్వయంగా పిన్ నెంబరు, మొబైల్‌యాప్, క్యూఆర్‌కోడ్, బయోమెట్రిక్, ఫేస్‌రికగ్నేషన్ ఆర్ఎఫ్ఐడీ కార్డులను ఈ లాకర్‌లో సద్వినియోగం చేసుకోవచ్చు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ సదుపాయం కలిగి ఉండాలి. ఇప్పటి వరకు జమ్మూలోని వైష్ణోదేవి ఆలయంలో 220, చెన్నైలోని రైల్వేస్టేషన్‌లో 88 లాకర్లు అమర్చారు. వీటిని పుణేలోని పూణెకు చెందిన ఫాన్జల్ స్మార్ట్ సంస్థ ప్రదర్శించింది.



ఏటీఎం ద్వారా గోల్డ్ కాయిన్స్

ఏటీఎం ద్వారా బంగారు, వెండి నాణేలు కొనుగోలు చేయవచ్చు. ఏ రోజు బంగారు, వెండి ధర ఉంటుందో అక్కడ ప్రదర్శించబడుతుంది. 5గ్రాముల నుంచి 10 గ్రాముల కాయిన్స్‌ను మనం కొనుగోలు చేయవచ్చు.



ప్రత్యేక ఆకర్షణగా ఉడిపి వాయిద్యం



కర్ణాటక రాష్ట్రం ఉడిపికి చెందిన వాయిద్యకారులలు గంట పాటు స్టాళ్ల వద్ద చేసిన ప్రదర్శన డెలిగేట్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ప్రాంతం కరతాళ ధ్వనులతో మార్మోగింది. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మైమరిపించే డిజిటల్ బోర్డులు

బెంగళూరుకు చెందిన అరమ్ వరల్డ్ ద్వారా ఆలయాలకు చక్కగా ఉపయోగపడే డిజిటల్ సొల్యూషన్ బోర్డు, ఎల్ఈడీ వీడియోవాల్, ఇన్ఫర్మేషన్ కియాస్క్, క్యూఆర్‌కోడ్ బోర్డు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, క్యూలైను మ్యానేజ్‌మెంట్ సిస్టమ్, త్రీడీ అక్షరాలతో సూచిక, బ్యానర్ బోర్డులు తయారవుతున్నాయి. వీటి ధరలు రూ.4వేల నుంచి రూ.40లక్షల వరకు ఉంది. ఇప్పటి వరకు శ్రీశైలంఆలయం, బనశంకరి ఆలయాల్లో నేమ్ బోర్డు తయారు చేయించారు.





భక్తిభావం పెంచేలా..

ఆరోమి సంస్థ ఆన్‌లైన వేదికగా దేవుడి ప్రతిమలను కీచైన్స్, టీషర్ట్స్ మీద ముద్రించి అమ్మకాలు చేపడుతోంది. ప్రజల్లో భక్తిభావాలు పెంపొందించాలన్నది ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం.



ఐటీసీఎక్స్‌లో శ్రీవారి కల్యాణోత్సవం

తిరుపతి అర్బన్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): లోకకల్యాణార్థం, విశ్వశాంతి కోసం తిరుపతిలోని ఐటీసీఎక్స్-2025లో భాగంగా శ్రీమన్నారాయణయాగ క్రతువు నిర్వహిస్తున్నారు. బెంగళూరు నుంచి తీసుకొచ్చిన శ్రీవారి మూలవర్లు, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు, సీతాలక్ష్మణ సహిత శ్రీరామచంద్రుడు, శ్రీమన్నారాయణుడు, నీలాదేవి విగ్రహాలను ప్రత్యేక వేదికపై కొలువుదీర్చారు. ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ నుంచి రాత్రి 9గంటలకు ఏకాంతసేవ వరకు అన్ని కైంకర్యాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవారం కల్యాణోత్సవం నిర్వహించారు. బుధవారం పుష్పయాగం జరగనుంది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక నుంచి 25మంది ఆగమ వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక క్రతువు కొనసాగుతోంది. మొత్తం ఏడు హోమగుండాలు ఏర్పాటు చేసి నిరంతరాయంగా శ్రీమన్నారాయణ హోమం జరుగుతోంది. బుధవారం పూర్ణాహుతితో హోమం పరిసమాప్తం కానుంది. యజ్ఞాచార్యులుగా గుదిమెల్ల నరసింహాచార్యులు, బ్రహ్మగా పవనకుమారాచార్యులు వ్యవహరిస్తున్నారు.



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న ఆగమపండితులు



సదస్సులో ప్రసంగిస్తున్న టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి



వేదికపై టీటీడీ ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు, పారిశ్రామికవేత్త ఏజే శేఖర్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న ఆర్ఎస్ఎస్ జాయింట్ సెక్రటరీ సునీల్‌దేశ్ పాండే, చిత్రంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఆర్ఎస్ఎస్ ఇన్‌చార్జి భరత్, గిరేష్‌కులకర్ణి

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు వేడుకగా ప్రారంభం

వైభవంగా ధ్వజారోహణం



స్వామి అమ్మవార్ల సమక్షంలో ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు

చంద్రగిరి, అంధ్రజ్యోతి ఫిబ్రవరి 29: శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారు తిరుచ్చిపై ధ్వజపటంతో పాటు తిరుమాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవర్ల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణల నడుమ ధ్వజారోహణం జరిగింది. వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి కంకణ భట్టర్ నారాయణాచార్యులు ఆధ్వర్యంలో ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ ప్రత్యేకాధికారి, సీవీఆర్వో డాక్టర్ రవి, డిప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహనరంగాచార్యులు, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రాజ్‌కుమార్, రమేష్‌కుమార్, అర్చకులు బాలాజీ రంగాచార్యులు, పార్థసారధి, శేషాద్రిచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల్లో ముఖ్య సేవలు

22న గరుడసేవ, 23న స్వర్ణరథోత్సవం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం. వాహనసేవలు: ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుంచి 8 గంటల వరకు.

మంగాపురంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు: జేఈవో

కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేసినట్లు జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శ్రీనివాస మంగాపురంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను అందుబాటులో ఉంచామన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో వాహన మండపం పక్కన ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జేఈవో ప్రారంభించారు.

పెద్దశేషుడిపై వైకుంఠనాథుడు

రాత్రి పెద్దశేష వాహనంపై వైకుంఠనాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. వృషభ, అశ్వ, గజరాజులు ముందు నడుస్తుండగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, గోవింద నామస్మరణలు నడుమ శ్రీదేవి, భూదేవి సమేతంగా కృష్ణావతారంలో తిరుమాడ వీధుల్లో స్వామి ఊరేగారు. అంతకు ముందు ఊంజల్ సేవను కన్నుల పండువగా నిర్వహించారు.

చిన్నారికి అనూహ్య ప్రమాదం

ఆటలాడుతుండగా గౌనుకు నిప్పంటుకుని పరిస్థితి విషమం - సాయం కోసం తండ్రి వేడుకోలు

వి.కోట, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి) : ఆట్లాడుకుంటుండగా ప్రమాదానికి లోనై మృత్యువుతో పోరాడుతున్న తన కుమార్తెకు సాయం చేయమని ఓ తండ్రి అర్థిస్తున్నాడు. వి.కోట మండలం గాండ్లపల్లెకు చెందిన డ్రైవర్ దుర్గాప్రసాద్ కుమార్తె లక్ష్య(6) ఆదివారం సాయంత్రం పిల్లలతో ఆటలాడుతూ స్నేహితురాలి ఇంటివద్దకు పరుగు తీసింది. అక్కడ గడప వద్ద వెలిగించిన దీపం గౌనుకు తగలడంతో మంటలు అలముకున్నాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు నీళ్ళుపోసి మంటలను అదుపు చేశారు.అప్పటికే 60శాతం శరీరం కాలిపోవడంతో హుటాహుటిన కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో చిన్నారికి రెండు రోజుల పాటు చికిత్స అందించారు.పరిస్థితి కుదుట పడకపోవడంతో మంగళవారం రాత్రి చెన్నైలోని కేఎంసీ ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు రోజూ రూ.లక్షల్లో ఖర్చవుతోందని, భరించే స్తోమత తమకు లేదని బాలిక తల్లిదండ్రులు లత, దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాతలు సాయమందించాలని అభ్యర్థిస్తున్నారు.ఫోన్‌పే నెంబరు 8618134582కు తోచినంత సాయం అందించాలని కోరుతున్నారు.కాగా వి.కోట లయన్స్ క్లబ్ తరపున చిన్నారికి రూ. 52 వేలు ఆర్థిక సాయాన్ని అందించినట్లు క్లబ్ ప్రెసిడెంట్ పీఆర్ ధీరజ్, ప్రధాన కార్యదర్శి కోలా మురుగేష్ తెలిపారు.



లక్ష్య

ఉన్న సౌకర్యాలనూ వినియోగించుకోలేరా?

● నిరుపయోగంగా ఎక్స్‌రే మెషిన్, అంబులెన్స్

● వైద్యశాఖ నిర్లక్ష్యంతో రోగులపై అదనపు భారం



తాళాలు వేసి ఉన్న ఎక్స్ రే గది - దాతలు అందజేసిన ఎక్స్ రే మెషిన్



ఆస్పత్రి ప్రాంగణంలో చెట్ల కింద నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): డివిజన్ కేంద్రమైన సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రి ఉన్న సౌకర్యాలనూ వినియోగించేకోలేని దుస్థితి నెలకొంది. వైద్యశాలలో సరిపడా వైద్యులు, సిబ్బంది ఉన్నా ఎక్స్ రే మెషిన్, అంబులెన్స్ నిరుపయోగంగా ఉన్నాయి. సూళ్లూరుపేట డివిజన్ కేంద్రమే కాక తమిళనాడు సరిహద్దు ప్రాంతం కావడంతో ఆస్పత్రిలో దాతలు ముందుకొచ్చి రూ.50 లక్షలు విలువ చేసే ఎక్స్ రే మెషిన్‌తో పాటు అవసరమైన వైద్య సామగ్రిని అందజేశారు. ఇది జరిగి ఐదేళ్లు గడుస్తున్నా నేటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. అదే విధంగా శ్రీసిటీలో ఓ పరిశ్రమ రూ.30 లక్షల విలువ చేసే అంబులెన్స్‌ను అందజేసి రెండేళ్లు అవుతున్నా వినియోగించడంలేదు. తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో జాతీయ రహదారి ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. బాధితులను సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొస్తుంటారు. అయితే ఇక్కడ విలువైన వైద్య పరికరాలు, సామగ్రితో పాటు ఎక్స్ రే మెషిన్ వినియోగంలో లేకపోవడంతో బాధితులను తిరుపతి, నెల్లూరు, గూడూరుకు తీసుకెళ్లమని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. అంతదూరం వెళ్లేసరికి మార్గమధ్యంలో చాలామంది మృతి చెందిన ఘటనలు ఉన్నాయి.

తలుపులు తెరుచుకోని ఎక్స్‌రే గది

జాతీయ రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో స్వర్ణటోల్ ప్లాజా యాజమాన్యం స్పందించింది. 2020 ఏప్రిల్‌లో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద గూడూరు, సూళ్లూరుపేట ఆస్పత్రులకు అధునాతన సాంకేతికతో కూడిన ఎక్స్ రే మెషిన్‌లను వితరణ చేసింది. గూడూరులో 2020 సెప్టెంబరులో వినియోగంలో తెచ్చారు. రోజుకు 50 నుంచి 70 వరకు ఎక్స్‌రేలు తీస్తున్నారు. అయితే సూళ్లూరుపేటలో ఎందుకనో ఐదేళ్ల నుంచి ఎక్స్ రే గదికి తాళాలు వేసి పెట్టారు. ఎక్స్ రే మెషిన్ పనిచేసేందుకు త్రీఫేజ్ విద్యుత్ అవసరం. రెండేళ్ల క్రితం మున్సిపల్ సిబ్బంది త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు ఎక్స్ రే గదిలోకి వెలుతురు లేకుండా ఆధునికీకరించారు. అయినా ఎక్స్ రే మెషిన్‌ను వినియోగించడం లేదు.

మూలకు చేరిన అంబులెన్స్

అత్యవసర సమయంలో రోగులను సూళ్లూరుపేట నుంచి తిరుపతి, నెల్లూరు, చెన్నై ప్రాంతాలకు తీసుకెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తుండడంతో పేదలు ఇబ్బందులు పడేవారు. రెండేళ్ల కిందట ఈ విషయాన్ని గుర్తించిన శ్రీసిటీలో ఓ పరిశ్రమ రూ.30 విలువ చేసే అధునాతన వసతులతో కూడిన అంబులెన్స్‌ను ఆస్పత్రికి అందజేసింది. అప్పటి నుంచి అంబులెన్స్ ఆస్పత్రి ప్రాంగణంలోని చెట్ల కిందే ఉంది. పేదల కోసం లక్షల రూపాయల విలువ చేసే వైద్య సామగ్రిని దాతలు సమకూర్చినా వినియోగించుకోలేని దౌర్భాగ్యస్థితిలో సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిలో నెలకొంది. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిలో ఎక్స్‌రే మెషిన్, అంబులెన్స్‌ను వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

రెండు బైక్‌లు ఢీకొని ఒకరి మృతి

● ఇద్దరికి తీవ్ర గాయాలు



ఘటనాస్థలంలో క్షతగాత్రులు

చిట్టమూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిల్లమూరు, కలుగుర్తిపాడు క్రాస్ రోడ్డు వద్ద రెండు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో షేక్ మస్తాన్(40) మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు... దొరవారిసత్రం మండలం కల్లూరు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ తన అత్తగారి ఊరైన మొలకలపూడి గ్రామానికి వెళ్లారు. మంగళవారం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా చిల్లమూరు గ్రామానికి చెందిన పల్లం సుబ్రహ్మణ్యం, రాజయ్య బైక్‌పై వస్తూ కలుగుర్తిపాడు క్రాస్ రోడ్డు వద్ద ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో మస్తాన్, సుబ్రమణ్యం, రాజయ్య తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో నాయుడుపేటకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మస్తాన్ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరు మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిన్న బలరామయ్య తెలిపారు.

కార్మికుడి ఆత్మహత్య



మృతి చెందిన సాయి

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మండలం మేనకూరులో కార్మికుడు సాయి(24) ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.... శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామానికి చెందిన సాయి కొంతకాలంగా మేనకూరు సెజ్‌లోని ఓ కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్నాడు. తోటి కార్మికులతో కలిసి మేనకూరులో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నాడు. మంగళవారం విధుల నుంచి వచ్చిన కార్మికులు తలుపుతట్టినా తీయకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలికి చేరుకున్న అర్బన్ సీఐ బాబి తలుపులను తెరచి చూడగా సాయి ఉరివేసుకొని మృతి చెంది ఉన్నాడు. మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దారి సమస్య పరిష్కరించండి



తహసీల్దారు కార్యాలయం ఎదుట భూపయ్యకాలనీ గిరిజనుల ధర్నా

నాయుడుపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట తహసీల్దారు కార్యాలయం ఎదుట భూపయ్య కాలనీ గిరిజనులు మంగళవారం ధర్నా నిర్వహించారు. కాలనీలోకి వెళ్లే దారిని మూసివేసి గోడ నిర్మించడంతో ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు తక్షణమే కాలనీ దారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి హరనాథ్, సీఐటీయూ నాయకుడు ముకుంద, రజక సంఘ నాయకుడు పుట్టయ్య, భూపయ్యకాలనీవాసులు పాల్గొన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం

తడ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దారు శరత్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అలాగే ఫ్రీహోల్డ్ సర్వేపై శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో ఆర్ఐ వనజ, వీఆర్వోలు చలపతిరావు, బాబు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Sullurpet బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన లిఖిత పూర్వక ప్రకారం యావన్మందికి తెలుపునది శ్రీ మహమ్మద్ అలి తండ్రి ఇస్మాయిల్, తడ కండ్రిగ గ్రామం, తడ పోస్టు & మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా గారికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి అప్పులు, ఛార్జీలు క్లెయిమ్‌లు, తనఖాలు, అగ్రిమెంట్, కోర్టు వివాద ములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

SCHEDULE

[illegible]

S.Sreeramulu Yadav, M.A., B.L., Advocate, Off: 3-2-155, old Shar Bussand Road, Sullurpet. Cell: 94404 56976

బహిరంగ ప్రకటన

[illegible]

SCHEDULE

[illegible]

Tayi Vijayakumar, B.Com., B.L., Advocate, 8/297, Teachers Colony, Venkatagiri. Cell: 9440507929

బహిరంగ ప్రకటన

[illegible]

SCHEDULE

[illegible]

Tayi Vijayakumar, B.Com., B.L., Advocate, 8/297, Teachers Colony, Venkatagiri. Cell: 9440507929

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

గూడూరు అర్బన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం కృపాసేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు, దివ్యాంగులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, భార్గవి, శ్రీనివాసులు, గోపాల్, రమేష్, రమణయ్య పాల్గొన్నారు.

బైక్ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో హోలీక్రాస్ సర్కిల్ వద్ద మంగళవారం జాతీయ రహదారి దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని మోటారు సైకిల్ ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు... సూళ్లూరుపేట పరిసరాల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వ్యక్తి రోడ్డు దాటుతుండగా మోటారు సైకిల్ ఢీకొంది. తలకు బలమైన గాయం కావడంతో హైవే అంబులెన్స్‌లో క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానాబేగం

గూడూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోర్టు ఆవరణలో మార్చి 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానాబేగం అన్నారు. మంగళవారం స్థానిక కోర్టులో వివిధశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసులను త్వరితిన పరిష్కరించుకోవచ్చునన్నారు. దీని వల్ల ఖర్చులు, సమయం ఆదా అవుతాయన్నారు. లోక్‌అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు రాజేష్, బీవీ.సులోచనా రాణి, శంకరయ్య, ఏపీపీ లక్ష్మీనారాయణ, భాస్కర్‌రావు, డీఎస్పీ గీతాకుమారి, వివిధశాఖల అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు నడుమ క్వారీ పనులు



క్వారీ సమీపంలో పోలీసు వాహనం

ఓజిలి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఓజిలి మండలం ఆరిమేనిపాడు వద్ద గ్రావెల్ క్వారీ పనులు మంగళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. ఇక్కడ గ్రావెల్ క్వారీ కోసం కొండ పరంబోకు భూములను లీజుకు ఇవ్వడాన్ని గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. కొన్ని రోజుల కిందట క్వారీ పనులు చేపట్టినా స్థానికులు అడ్డుకోవడంతో ఆపేశారు. గతంలో జరిగిన అభిప్రాయ సేకరణలో గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేసినా అధికారులు ఇతర గ్రామాల వారి నుంచి సంతకాలు క్వారీకి అనుమతిచ్చినట్లు ఆరిమేనిపాడువాసులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అంశాలతో ఆరిమేనిపాడు గ్రామస్తులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈనెల 24న కోర్టులో విచారణ జరగనుంది. ఈ క్రమంలో లీజుదారులు తమకు అనుమతులు ఉన్నా గ్రామస్తులు అడ్డుకుంటున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం మంగళవారం నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు, ఓజిలి ఎస్ఐ స్వప్న క్వారీని పరిశీలించారు. క్వారీ నిర్వాహకులకు అన్ని అనుమతులు ఉన్నాయని, ఎవరైనా పనులను అడ్డుకుంటే కేసులు నమదు చేస్తామని గ్రామస్తులను ఎస్ఐ హెచ్చరించారు. క్వారీ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బలహీన వర్గాల అభివృద్ధే టీడీపీ ధ్యేయం: విజయశ్రీ



మహిళలకు విద్యుత్ మీటర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే టీడీపీ ధ్యేయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం రాత్రి నాయుడుపేట పట్టణంలోని పొగగొట్టంకాలనీలో మహిళలకు విద్యుత్ మీటర్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో కొంతమంది మహిళలు విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ రెండేళ్లుగా మంజూరు చేయలేదన్నారు. ఈ విషయమై ఇటీవల కాలనీ మహిళలు తనకు వినతిపత్రం అందజేయడంతో విద్యుత్ అధికారులతో చర్చించి మీటర్లను మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, రఫీ, నెలవల రాజేష్, గంగాప్రసాద్, సుబ్బారావు, నారాయణ, రవి, చిగురువాడ అశోక్, బాబు, దాసరి వెంకటేశ్వర్లు, జనసేన నేత ఉయ్యాల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కమిషనర్



వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి మంగళవారం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీలో సమస్యలపై చర్చించారు. పట్టణాభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

స్వచ్ఛాంధ్రపై విస్తృత ప్రచారం



ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్ రూప, వైద్య సిబ్బంది

కోట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రాధాన్యం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోట ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారిణి రూప అన్నారు. మంగళవారం ఆస్పత్రిలో డాక్టర్ రూప ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు, సిబ్బంది చీపుర్లు చేతపట్టి ఆస్పత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. డ్రైనేజీ కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. పరిసరాల శుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ డీమ్ ప్రియరావు, డాక్టర్ రమేష్‌చంద్ర, డాక్టర్ గీత, డాక్టర్ పృథ్వీ, డాక్టర్ హర్షద్ పాల్గొన్నారు.

పాఠశాల విలీనం వద్దు

కోట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కోట పంచాయతీ పరిధిలోని నార్త్ గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాల 3, 4, 5 తరగతులను జరుగుమల్లి ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ ఎంపీటీసీ దారా సురేష్ ఆధ్వర్యంలో గిరిజనులు మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. ఎంపీడీవో వేణు, తహసీల్దారు జయజయరావు, ఎంఈవో మస్తానయ్యకు వినతిపత్రాలు అందజేసి విలీనాన్ని ఆపాలని విజ్ఞప్తి చేశారు. నార్త్‌గిరిజన కాలనీ నుంచి జరుగుమల్లి పాఠశాలకు వెళ్లాలంటే ఒకటిన్నర కిలోమీటరు దూరం రోడ్డుపై నడిచి వెళ్లాల్సి ఉంటుందని, దీనివల్ల విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

పేదలందరికీ ఇళ్లు: విజయశ్రీ

దొరవారిసత్రం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు నియోజకవర్గంలో పేదల సొంతింటి కల నెరవేరేలా ఇళ్లు నిర్మింపజేయాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లు లేని వారందరినీ గుర్తించి సచివాలయాల్లో దరఖాస్తు చేయించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో చాలీచాలని స్థలం కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి సహకరించలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయింపుతో లబ్ధిదారులు అనువైన గృహాన్ని నిర్మించుకొనే సౌకర్యం కల్పిస్తోందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాలరెడ్డి, తహసీల్దార్ శైలాకుమారి, తడ, దొరవారిసత్రం, ఓజిలి మండలాల టీడీపీ అధ్యక్షులు కామిరెడ్డి మురళీరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, విజయకుమార్ నాయుడు, గృహనిర్మాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

7వ వార్డులో కమిషనర్ పర్యటన



ఇందిరానగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ చిన్నయ్య

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణంలోని 7వ వార్డు ఇందిరానగర్‌లో మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య మంగళవారం పర్యటించారు. అధికారులతో కలిసి డ్రైనేజి కాలువలు, వీధి లైట్లను పరిశీలించారు. ప్రజలను సమస్యలడిగి తెలుసుకొన్నారు. మురుగు కాలువల్లో వ్యర్థాలను తొలగించాలని, అన్నిచోట్ల వీధి లైట్లు వెలిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నేత రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటగిరిని కప్పేసిన పొగమంచు



వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరి పట్టణాన్ని మంగళవారం దట్టమైన పొగమంచు కప్పేసింది. ఉదయం 5గంటల వరకు మంచు వీడకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించారు.

ప్రజలను కొల్లగొట్టే బడ్జెట్: వామపక్షాలు

గూడూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశప్రజలను కొల్లగొట్టేలా ఉందని వామపక్ష నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక టవర్‌క్లాక్ కేంద్రం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో బడ్జెట్ వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజలను కొల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు సంపదను సమకూర్చేవిధంగా ఉందన్నారు. గత నాలుగేళ్లుగా విశాఖ ఉక్కుపై పోరాడుతున్న బడ్జెట్‌లో దీని ఊసే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ఏ హామీకి పూర్తిస్థాయిలో కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం పట్టణంలోని పలు కూడళ్లలో బడ్జెట్‌కు వ్యతిరేకంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు శివకుమార్, వెంట్రామిరెడ్డి, రమణయ్య, సురేష్, కాలేషా, శశికుమార్, చంద్రయ్య, ప్రసాద్, ప్రసన్న, ముత్యాలయ్య పాల్గొన్నారు.

నేదురుమల్లి జయంతి రోజున సేవా కార్యక్రమాలు



కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్‌లో గల నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్‌లో ఈనెల 20న మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డి జయంతిని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో డైరెక్టర్‌తో పాటు ఆయా విభాగాధిపతులు మీడియాతో మాట్లాడారు. నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20న రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే వాకాడు, విద్యానగర్‌లో ఆర్వో వాటర్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వెంకటగిరిలో వాటర్ ట్యాంకర్లు, అంబులెన్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రవీంద్రారెడ్డి, విభాగాధిపతులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం



తాజుద్దీన్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

గూడూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్‌రావు అన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడిగా ఎంపికైన అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాజుద్దీన్‌ను మంగళవారం స్థానిక కుమ్మరవీధిలో పలువురు సన్మానించారు. అబ్బిరాజు, మనోజ్‌కుమార్, వంశీ, కార్తీక్, చైతన్య, నరసింహస్వామి, గోవిందనాయక్, జిలానీబాషా పాల్గొన్నారు.

మూడు రోజులు గూడూరు వరకే పినాకిని

పెరంబూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): చెన్నై డివిజన్ పరిధిలోని రైలు మార్గాల్లో మరమ్మతుల కారణంగా పినాకినీ ఎక్స్‌ప్రెస్ గూడూరు వరకు మాత్రమే నడుస్తుందని దక్షిణ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. ఆ ప్రకారం, నెం.12711 విజయవాడ- చెన్నై సెంట్రల్ పినాకినీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,27, మార్చి 1వ తేదీల్లో చెన్నై సెంట్రల్‌కు బదులుగా గూడూరు వరకు మాత్రమే నడపనున్నారు. మరుమార్గంలో నెం.12712 చెన్నై సెంట్రల్-విజయవాడ పినాకినీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,27, మార్చి 1వ తేదీల్లో చెన్నై సెంట్రల్‌కు బదులుగా సాయంత్రం 4.15 గంటలకు గూడూరు నుంచి బయల్దేరుతుందని అధికారులు తెలిపారు.